TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 228 | ఎడిటర్ : ఎం. రమేష్ | శుక్రవారం, జులై 19, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## జగన్ పాలనలో శాంతిభద్రతలు నిర్వీర్యం

### రాషట్రంలో అరాచక శక్తులు రాజ్యమేలాయి
### హోంమంత్రి వంగలపూడి అనిత

**అమరావతి,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

సైకో జగన్ పాలనలో శాంతిభద్రతలను.. ఎలా వాడుకున్నారో అందరికీ తెలుసునని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. కొన్ని అరాచక శక్తులు తమ ప్రభుత్వ హయాంలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు.. అదుపులో ఉంటాయని ప్రజలకు తెలుసునని అన్నారు. గత ఐదేళ్లలో టీడీపీ, బీజేపీ, జనసేన నేతలతో పాటు సాధారణ ప్రజలు కూడా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత ఐదేళ్లుగా చంద్రబాబు, పవన్ వంటి నేతలకే ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. ప్రజలు ఇచ్చిన మద్దతును ఓర్చుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. రెండు పార్టీల వ్యక్తులకు అప్పీల్ చేస్తున్నా అనవసరంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని అన్నారు. చట్టం ఎవరికైనా ఒక్కటే టీడీపీ, వైసీపీ నేతలు గుర్తించాలని అన్నారు.. పార్టీల కార్యకర్తలు సంయమనం పాటించాలని చెప్పారు. జగన్ రాష్ట్రపతికి, హోంమంత్రికి రాసే లేఖలో తన బాబాయ్ హత్య కేసు, డాక్టర్ సుధాకర్ హత్యలను ప్రస్తావించాలని అన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన కేసు సహా వివిధ ఘటనలను కూడా ప్రస్తావించాలని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని విమర్శించారు. ఇప్పుడిప్పుడే పరిస్థితి మారుతోందని అన్నారు. దేనికైనా సమయం వస్తుందని అన్నింటిపైన చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



చంద్రబాబు సీఎం అయ్యారంటేనే.. శాంతిభద్రతలు అదుపులో ఉన్నట్లు అని చెప్పారు. గతంలో దిశా యాప్‌ను మగవాళ్లతోనూ డౌన్‌లోడ్ చేయించారని గుర్తుచేశారు. అత్యాచార ఘటనల నియంత్రణకు పోలీసు, విద్యాశాఖలతో స్పెషల్ డ్రైవ్ చేపడతామని అన్నారు. గతంలో నేరస్తుడు దొరికినప్పుడు వేలిముద్రలు తీసుకుని అతను ఎన్ని కేసుల్లో నిందితుడిగా ఉన్నారో ఆరా తీసేవారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది

**హత్యలు...హత్యాచారాలు అంటూ జగన్ ఆవేదన**
**వినుకొండ హత్య పరాకాష్ట అంటూ ట్వీట్**



6

## పార్టీ సభ్యత్వం చేపట్టిన జనసేన

**లాంఛనంగా ప్రారంభించిన మంత్రి నాదెండ్ల**

**గుంటూరు,జూలై18(పీపుల్స్ మోటివేషన్) :**

గురువారం నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన చేపట్టింది. తొమ్మిది లక్షల క్రియాశీల సభ్యత్వాన్ని సాధించడమే పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళగిరి జనసేన కేంద్ర కార్యలయంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5 లక్షల బీమా సభ్యత్వంతో పాటు కుటుంబసభ్యులకు బీమా రక్షణ కల్పిస్తున్నారు. జులై 18 నుంచి 28 వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనుంది. టీడీపీ, బీజేపీలతో కలిసి జనసేన కార్యకర్తలు పనిచేయాలని.. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నాదెండ్ల



పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పార్టీ వీడి వెళ్లిన వారిపై నాదెండ్ల పరోక్ష కామెంట్స్ చేశారు. వ్యక్తుల వల్ల పార్టీ నడవదని, వ్యక్తిగత ప్రయోజనాలతో ముందుకెళ్తే వారికే నష్టమని నాదెండ్ల మనోహర్ అన్నారు.

## ఫలితాలను వెబ్‌సైట్‌లో పెట్టండి



**పరీక్షా కేంద్రం, నగరాల వారిగా వివరాలు ఇవ్వండి**
**ఎన్‌ఎటిని ఆదేశించిన సుప్రీం కోర్టు**

**న్యూఢిల్లీ,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

నీట్-యూజీ పేపర్ లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై విచారణ జరుపుతోన్న భారత సర్వోన్నత న్యాయస్థానం.. సుప్రీం కోర్టు..పరీక్ష కేంద్రం, నగరాల వారీగా వాటి ఫలితాలు ప్రకటించాలని ఎన్‌టీఏను ఆదేశించింది. ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు వాటిని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని పేర్కొంది. 'నీట్- యూజీ' సంబంధిత పిటిషన్‌లను జులై 22న తిరిగి విచారిస్తామని సుప్రీం కోర్టు పేర్కొంది. పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల వివరాలను కనిపించకుండా చూడాలని సూచించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగలమని సందర్భంగా స్పష్టం చేసింది. ఈ సందర్భంగా తీవ్ర వాదనలు కొనసాగాయి. ప్రాథమిక ఆధారాల ప్రకారం, ప్రశ్నపత్రం లీకేజీ కేవల పట్నా, హజారీబాగ్‌లకే పరిమితమైనట్లు కనిపిస్తోందని కోర్టు పేర్కొంది. అయితే, గుజరాత్‌లో అలాంటిదేమీ జరగలేదని చెప్పలేమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో పేపర్ లీక్ కొన్ని కేంద్రాలకే పరిమితమైందా? లేదా ఇతర కేంద్రాలు, దేశవ్యాప్తంగా వ్యాపించిందా? అనే విషయాలు తెలిసేందుకు ఫలితాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచడం కీలకమని వ్యాఖ్యానించింది. అయితే, విద్యార్థుల గోప్యత దృష్ట్యా వారి వివరాలు కనిపించకుండా ఉంచాలని తెలిపింది.

## సీబీఎన్ అంటేనే అభివృద్ధి..
### రాష్ట్ర మంత్రి టి.జి భరత్





**మా ప్రభుత్వంలో నాణ్యతతో అభివృద్ధి పనులు.. మంత్రి టి.జి భరత్**
**కర్నూల్లోని పలు వార్డుల్లో రూ. 2 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**మంత్రి టి.జి భరత్‌తో పాటు శంకుస్థాపనల్లో పాల్గొన్న ఎంపీ నాగరాజు**

**కర్నూలు, జులై 18 (పీపుల్స్ మోటివేషన్):-**

తమ తెలుగుదేశం ప్రభుత్వంలో నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులు చేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ అన్నారు. కమీషన్లు తీసుకునే వారెవ్వరూ తమ వద్ద లేరని.. కాంట్రాక్టర్లు తీసుకున్న పనులు సక్రమంగా పూర్తి చేసి ప్రజలకు ఇవ్వాలని చెప్పారు. కర్నూల్లోని అన్ని వార్డుల్లో తిరిగి ప్రజలతో మాట్లాడి సమస్యలన్నీ తెలుసుకున్నట్లు మంత్రి తెలిపారు. అందుకే ఇప్పుడు ప్రజల సమస్యలను క్రమపద్దతిలో పరిష్కరించేందుకు ముందుకు వెళతామన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు శుభకార్యాలు, ఇతర కార్యక్రమాలు చేసుకునేందుకు కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తే.. గత ప్రభుత్వం వాటిని సచివాలయాలుగా మార్చేసిందన్నారు. అందుకే ప్రజల కోసం మళ్లీ కమ్యూనిటీ హాల్స్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రజల సమస్యలను తీర్చి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. చంద్రబాబు నాయుడు అంటేనే అభివృద్ధి అని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. అంతకుముందు 23వ వార్డు శ్రీరామ్ నగర్‌లో రూ.20 లక్షలతో సిసి డ్రైనేజీ కాలువలు, రూ.39 లక్షలతో సిసి రోడ్లు, 17వ వార్డు చాణక్యపూరి కాలనీలో రూ.70 లక్షలతో కమ్యూనిటీ హాల్, 15వ వార్డు బుధవారపేట స్మశానవాటికలో రూ.70 లక్షలతో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు. మొత్తం దాదాపు రూ.2.00 కోట్ల నిధులకు సంబంధించి మంత్రి, ఎంపీ తొలిసారి అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఎంపి మాట్లాడుతూ నగరాభివృద్ధికి కృషి చేస్తానని, గతంలో అభివృద్ధి శూన్యమన్నారు. మంత్రితో కలిసి నగరాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని, నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు పరమేష్, కైప పద్మలతా రెడ్డి, పల్లవి, శివమ్మ, అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఎంఈలు షాకీర్, శేషసాయి, ఏఈ జానార్ధన్, భాను, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పుంగనూరులో ఉద్రిక్తత పరిస్థితి

**ఎంపి మిథున్ రెడ్డి రాకతో టిడిపి ఆందోళన**



6

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

## సంపాదకీయం

# అబద్దాల ప్రచారంలో ఆరితేరారు!

పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. ఎమ్మెల్యేలు పార్టీని వీడిపోతున్నా..కట్టడి చేసుకోలేని వారు.. మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది.అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తోంది. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత మన కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయం అందించాలని సర్కార్ నిర్ణయిం చింది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. ఏడు నెలలకే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే..కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్నారు. ఉన్న ఎమ్మెల్యేలు జారుకుంటు న్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచారణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. కానీ సుప్రీం సుతిమెత్తగా మొట్టికాయలు వేసిందనే చెప్పాలి. విచారణ కమిషన్ జడ్జిని మార్చండి అని చెప్పిందే తప్ప..విచారణ ఆపమని చెప్పలేదు. దీనికి కూడా సుప్రీం తమకే అనుకూలంగా చెప్పిందని కెటిఆర్ తదితరులు జబ్బలు చర్చుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమంటున్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. అయినా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని భరోసా ఇస్తోంది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఆగస్టు 15 గడువు కంటే ముందే ఏకకాలంలో రుణమాఫీ చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు మొదలు పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో రుణాలు ఉన్న రైతుల ఖాతా సంఖ్య 70లక్షలే. ఇంకా దాదాపు 6.36 లక్షల మంది రైతులకు రుణాలు ఉన్నా రేషన్ కార్డులు లేవు. వారందరినీ కూడా దృష్టిలో ఉంచుకుని రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. ఆ లబ్ధి కూడా అరకొర రైతులకే లబ్ధి చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. రాష్ట్ర ప్రభుత్వమైనా ఆదుకుందా అంటే అదీ లేదు. ఏనాడూ బీఆర్ఎస్ నాయకులు రైతుల పొలాలను పరిశీలించిన పాపాన పోలేదు. రైతులు ఏం పంట వేయాలో తామే చెబుతామని, రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తామంటూ నష్టాల ఊబిలోకి దించారు. రబీలో పంట వేసుకోవాలా వద్దా, వేస్తే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందా లేదా అన్న సంశయంతో చాలా మంది రైతులు వ్యవసాయానికి దూరం అయ్యారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది. ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని నడిసంద్రంలో వదిలేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో భయపెట్టిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. భారీ లెక్కలతో పబ్బం గడిపారే తప్ప ఏనాడూ రాష్ట్ర ప్రయోజనాలకు, రైతుల అభివృద్ధికి పాటుపడలేదు. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబ సభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేసుకుంటూ..ఇచ్చిన హామీలను అమలు చేసేలా కాంగ్రెస్ నడుం బిగించింది. రైతురుణమాఫీ అమలు కోసం నిద్రలేని రాత్రులు గడిపామని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యల్లో చిత్తశుద్ధి ఉంది. ఎందుకంటే ఈ హామీ అమలు కోసం వారు నానా తంటాలు పడ్డారు. అధికారంలోకి వచ్చిన నాటినుంచీ రాష్ట్ర పురోగాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రైతులను ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు పక్కా ప్రణాళికలను రూపొందిస్తోంది.

# రైతు రుణమాఫీతో సమర్థత చాటుకున్న రేవంత్

**హామీలను గట్టెక్కించే యత్నంలో ఆచితూచి అడుగు**


**కెసిఆర్ ప్రభుత్వంతో పోలిస్తే ..సత్తా చాటుకునే నేతగా గుర్తింపు**




**హైదరాబాద్,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

ఏడు నెలలైనా రుణమాఫీ చేయలేదని బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెట్టారు. ఇంకెప్పుడు అన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు ప్రకటన రావడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్శలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందడం లేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్ధమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్దతిలో బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. నిధులు లభ్యం కావడంతో ముందుగానే లక్ష రుణమాఫీ చేసేస్తున్నారు. గురువారం సాయంత్రం రైతుల ఖాతాల్లో రూ. లక్ష వరకూ జమ అవుతాయి. గురువారం ఏడు వేల కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. నెలాఖరున లక్షన్నర లోపు.. వచ్చే ఆగస్టు పదిహేనులోపు రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తామని ప్రకటించారు. గతంలో రుణమాఫీని ఎప్పుడు, ఎలా చేస్తారో చెప్పలేని వారు ఇప్పుడు విమర్శలు, అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిధుల సమీకరణపై స్పష్టమైన లక్ష్యంతో ఉండటంతో పూర్తి చేయడం పెద్ద కష్టం కాదని భావిస్తున్నారు. రెండు లక్షలు అంటే చిన్న మొత్తం కాదు. రైతు కుటుంబాలకు ఎన్నో సమస్యల పరిష్కారం చేస్తాయి. ఈ నిర్ణయంతో రేవంత్ రెడ్డి ఇమేజ్ అమాంతం పెరిగిందనే చెప్పాలి. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదికిగా రేషన్ కార్డునే చూస్తున్నారు. ఈ కారణంగా ఒకే కుటుంబం లో ఇద్దరు లబ్దిదారులు అయ్యే అవకాశం ఉండదు. చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. సీఎంగా బాద్యతలు చేపట్టిన తర్వాత మూడు నెలల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో రేవంత్ ఏమీ చేయలేకపోయారు. మిగిలిన నాలుగు నెలల సమయంలో ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. కానీ ఆయన ఉద్యోగాల భర్తీ, పరీక్షల విషయంతో పాటు శాంతిభద్రతలు..ఇతర విషయాల్లో విమర్శలు ఎదుర్కొంటున్నారు. పరీక్షలను వాయిదా వేయాలని పట్టుబడుతున్న విద్యార్థుల డిమాండ్ వెనక ఎవరున్నారన్నది అందరికీ తెలిసిందే. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న నగదు తో పాటు మరికొన్ని పథకాలు అమలు చేయాల్సి ఉంది. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు.అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాలకు ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోంది. రైతుల రుణమాఫీకి దాదాపు రూ.31వేల కోట్లు అవసరం ఉందని అంచనా ఉండగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పక్కా ప్రణాళికలతో ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసేలా చర్యలు చేపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని నిరూపించుకున్న ఘనత దక్కించుకున్నారు.

# అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు కరోనా




**ఐసోలేషన్‌లో ఉన్నట్లు అధికారిక ప్రకటన**

**ఆరోగ్యంగానే ఉన్నట్లు బైడెన్ వెల్లడి**

**వాషింగ్టన్,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు కోవిడ్-19 సోకింది. ఈ మేరకు వైట్‌హౌస్ సమాచారం ఇచ్చింది. బైడెన్‌లో కోవిడ్ -19 లక్షణాలు కనిపించాయి. త్వరగా కోలుకుని తిరిగి వస్తారు, ప్రస్తుతం క్వారంటెన్‌లో ఉన్న ఆయన, తన పనిని కొనసాగిస్తారని అధికారిక ప్రకటనలో తెలిపింది. 81 ఏళ్ల జో బైడెన్ బుధవారం కోవిడ్ పాజిటివ్ పరీక్షించారు. దీంతో సెల్ఫ్ ఐసోలేషన్ కోసం డెలావేర్‌లోని తన బీచ్ హౌస్‌కు వెళ్లారు. దీనికంటే ఒక రోజు ముందు, లాస్ వెగాస్‌లో జరిగిన నేషనల్ కన్వెన్షన్‌లో బైడెన్ పాల్గొన్నారు. యుఎస్ ప్రెసిడెంట్ పూర్తిగా వ్యాక్సిన్ తీసుకున్నారని, కోవిడ్ -19 బూస్టర్ డోస్ కూడా పొందారని వైట్ హౌస్ తెలిపింది. ఇటీవలి బూస్టర్ మోతాదు సెప్టెంబర్ 2023లో అందించినట్లు వెల్లడించింది. ఆ తర్వాత కూడా అతనికి కోవిడ్ సోకింది. అయినప్పటికీ, కోవిడ్ లక్షణాలు చాలా తేలికపాటివిగా ఉన్నట్లు, త్వరలోనే కోలుకుంటారని వైట్ హౌజ్ వర్గాలు పేర్కొన్నాయి. తనకు కోవిడ్ సోకినట్లు అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్ ఎక్స్‌లో తెలిపారు. 'కోవిడ్ -19 బారిన పడ్డాను, కానీ నేను క్షేమంగా ఉన్నాను, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు. ఈ వ్యాధి నుండి కోలుకునేందుకు ఒంటరిగా ఉంటాను. ఈ సమయంలో కూడా అమెరికన్ ప్రజల కోసం పని చేస్తాను అని తెలిపారు. తాను స్వల్ప అస్వస్థతకు మాత్రమే గురయ్యానని బైడెన్ మరో ట్వీట్‌లో తెలిపారు. బైడెన్‌కు శ్వాసకోశ లక్షణాలు ఉన్నాయని అమెరికా అధ్యక్షుడి అధికారిక వైద్యులు వెల్లడించారు. జలుబు, దగ్గు, ఇతర సాధారణ రోగ లక్షణాలతో బాధపడుతున్నారని తెలిపారు. శ్వాస రేటు, ఊపిరి తీసుకునే రేటు, రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు అన్నీ సాధారణ స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. అక్షుఎఆ-19 పరీక్ష నిర్వహించడంతో పాజిటివ్ వచ్చిందని. అఆఅ మార్గదర్శకాలకు అనుగుణంగా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.కాగా, జో బైడెన్ చివరిసారిగా జూలై 2022లో కోవిడ్ బారిన పడ్డారు. ఇదిలావుంటే, అమెరికా సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, దేశంలో ఇటీవలి కాలంలో కోవిడ్ -19 కేసులు పెరిగాయి. గత వారంతో పోల్చితే జూలై 6తో ముగిసిన వారంలో 23.5 శాతం ఎక్కువ కోవిడ్ కేసులు నమోదయ్యాయని తాజా డేటా చూపుతోంది.

# సమిష్టి కృషితో జిల్లా అభివృద్ధికి కృషి

**విజయవాడ,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

అందరూ సమిష్టి కృషితో పనిచేస్తూ జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చేదిద్దుకుందామని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. నందిగామ నియోజకవర్గ అధికారిక సమీక్షా సమావేశంలో విజయవాడ ఎంపీ కేసినేని శివనాద్ (చిన్ని), ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... సమస్యలపై ఒకసారి మీ అందరితో మాట్లాడి తెలుసుకోవడమే ఈ సమావేశ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికీ తెలుసన్నారు. అయినా కూడా ఉన్న కొద్ది వనరులతో ఏ విధంగా పనిచేసుకోవాలి అన్నదానిపై చర్చించుకోవాలని తెలిపారు. భారీ మెజారిటీతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని.. ప్రజల నమ్మకాన్ని ఒమ్మ చేయకుండా పనిచేద్దామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. తప్పకుండా అందరూ కూడా ఏదైతే ప్రజలు నమ్మకంతో మంచి ఆశతో ఈ అధికారాన్ని ఇచ్చారో ఆ నమ్మకాన్ని ఒమ్ము చేయకూడదని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అవగతం చేసుకొని ఏ విధంగా ముందుకు వెళ్లాలా అనేదానికి సమయం పడుతుందని .. ఈలోగా మౌలిక వసతులను చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

# లాయర్‌తో సమాధానం ఇచ్చిన రాజ్‌తరుణ్

**వ్యక్తిగతంగా హాజరు కాలేనని వెల్లడి**

**మరోమారు నోటీసులు ఇచ్చే యోచనలో పోలీసులు**



**హైదరాబాద్,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

టాలీవుడ్ నటుడు రాజ్ తరుణ్ తన న్యాయవాది ద్వారా పోలీసులకు సమాధానం ఇచ్చారు. గురువారం పోలీసులు ఎదుట హాజరు కావాలన్న నోటీసులకు లాయర్ ద్వారా సమాధానం పంపారు. తాను అందుబాటులో లేనని విచారణకు హాజరు కాలేనని రాజ్ తరుణ్ తెలిపారు. కాగా వ్యక్తి గతంగా రాజ్ తరుణ్‌ను విచారణ చేయాలనుకుంటున్న పోలీసులు.. మరోసారి నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాల్లో రాజ్ తరుణ్ ప్రేమ..పెళ్లి వ్యవహారం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. నటి లావణ్య.. నటుడు రాజ్ తరుణ్, నటి మాల్వీ మల్హోత్ర, ఆమె సోదరుడిపై నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో రాజ్‌తరుణ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. గురువారం తమ ఎదుట విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా తెలుగు రాష్ట్రాల్లో, టాలీవుడ్ ఇండస్ట్రీలో పెను సంచలనం సృష్టిస్తున్న హీరో రాజ్ తరుణ్.. హీరోయిన్లు లావణ్య, మాల్వీ మల్హోత్రా కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తుండగా.. తాజాగా ఊహించని రీతిలో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. ఇప్పటి వరకూ రాజ్ తరణ్ వర్సెస్ లావణ్యగా కేసు నడవగా సంచలన విషయాలే వెలుగుచూశాయి. అయితే.. మాల్వీ మల్హోత్రా గురించి షాకింగ్ విషయాలు వెలుగు చూడటంతో మరోసారి ఈ కేసు వ్యవహారం ఇండస్ట్రీలో బర్నింగ్ టాపిక్ అయ్యింది. మాల్వీ మల్హోత్రాపై ప్రొడ్యూసర్ యోగేష్ తల్లి సంచలన ఆరోపణలు చేశారు. మాల్వీ బండారం మొత్తం యోగేష్ తల్లి బయటపెట్టారు. యోగేష్‌ని ట్రాప్ చేసి తమ ఆస్తి కాజేసిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమ పేరుతో తన కుమారుడి జీవితాన్ని మాల్వీ నాశనం చేసిందన్నారు. తప్పుడు కేసుతో యోగేష్‌ను జైలుకు పంపిందంటూ ఆమె ఆరోపించారు. నాలుగేళ్లుగా మాల్వీ ఇబ్బంది పెడుతోందంటూ కంటతడి పెట్టారు. 2020లో ముంబైలో ఉన్నప్పుడు మాల్వీపై యోగేష్ కత్తితో దాడి చేసిన ఘటన అందరికీ గుర్తుండే ఉంటుంది. మాల్వీ పెళ్లికి ఒప్పుకోవట్లేదని దాడి చేశాడంటూ అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. నాడు జరిగిన అన్ని విషయాలు మీడియా వేదికగా వివరించడంతో పాటు.. మాల్వీ-యోగేష్ కాల్ లిస్ట్ కూడా యోగేష్ తల్లి బయటపెట్టడంతో ఈ కేసులో మరో ట్విస్ట్ చోటుచేసుకున్నట్లు అయ్యింది. ఈ సంచలన ఆరోపణలపై ఇంతవరకూ రాజ్ తరుణ్ కానీ.. మాల్వీ కానీ స్పందించలేదు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# ద్వి చక్ర వాహనదారులకు శిరస్త్రాణము తప్పనిసరిపై ఒన్-కె వాక్ ర్యాలీ






**కర్నూలు, జులై 18 (పీపుల్స్ మోటివేషన్):-**

గురువారం రోజు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస రావు సూచనల మేరకు అధనపు జిల్లా జడ్జ్ ఫామిలి కోర్ట్ జి.ప్రతిభాదేవి, ఆరవ అధనపు జిల్లా జడ్జ్ పి.పాండురంగ రెడ్డి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మరియు ఇతర న్యాయ మూర్తులు, శిక్షణ న్యాయమూర్తులు, డి.ఆర్.ఓ. మధుసూదన్, ట్రాఫిక్ సి.ఐ. పి.గౌతమి, కర్నూలు టు టౌన్ సి.ఐ. ఇంతియాజ్ బాష, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, న్యాయవాదులు, పోలీసు అధికారులు, పారా లీగల్ వాలంటీర్స్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్, ఆర్టీఓ. రమేశ్ మరియు ఇతర సంభందిత అధికారుల సహకారముతో 'ఒ' ర్యాలీ ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో భారత్ స్కాట్స్ %�డ% గైడ్స్ జిల్లా సెక్రటరీ శ్యాముల్ పాల్ అధ్యక్షతన విధ్యార్థులు పాల్గొని అధనపు జిల్లా జడ్జ్ ఫామిలి కోర్ట్ జి.ప్రతిభాదేవి కి, ఆరవ అధనపు జిల్లా జడ్జ్ పి.పాండురంగ రెడ్డి కి గాడ్ ఆఫ్ హానర్ ఇవ్వడం జరిగినది. తదనంతరం ర్యాలీ ని జండా ను ఊపి ర్యాలీ ని ప్రాంభించారు. న్యాయ సేవ సదన్, జిల్లా కోర్ట్ కాంపౌండ్ నందు అధనపు జిల్లా జడ్జ్ ఫామిలి కోర్ట్ జి.ప్రతిభాదేవి శిరస్త్రాణాము (హెల్మెట్) యొక్క ప్రాధాన్యతను వివరించి బైక్ ర్యాలీ ముందుకు సాగింది, తరువాత సదరు ర్యాలీ కొండారెడ్డి బురుజు వరకు ఒన్-కె వాక్ కొనసాగించారు. గౌరవనీయులైన హైకోర్టు డబ్ల్యూ.పి.(పిల్) న%శీ%. 116/2024 తీర్పు ప్రకారం ద్విచక్ర వాహనదారులు రక్షిత శిరస్త్రాణాము (హెల్మెట్) మోటారు వాహనాల చట్టం మరియు దాని క్రింద రూపొందించిన నియమాలు శిక్షపరమైన నిభందనలు మొదలైన వాటి యొక్క దుష్ప్రభావాల గురించి, హెల్మెట్ వాడకం ను టూ వీలర్ నడిపే వారికీ అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాల బారినపడకుండా ఖచ్చితంగా శిరస్త్రాణం ధరించాలన్నారు. వాహనదారుని తో పాటు వారితో ప్రయాణించే వారు కూడా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతిఒక్కరు రహదారి నిబంధనలు పాటించాలన్నారు. భారత్ స్కాట్స్ %�డ% గైడ్స్ తరుపున ఏఎస్ఓ లియో ఆంటోని, ఆర్ఎస్ఎల్ చిన్నయ్య, సాయి కృష్ణ డిగ్రీ కాలేజీ, టౌన్ మోడల్ కాలేజీ విద్యార్థులు, తదితరులు, సంభందిత అధికారులు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేశారు.

# జిల్లా జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి





**గురువారం, జులై 18 (పీపుల్స్ మోటివేషన్):-**

గురువారం రోజు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శిక్షణ న్యాయమూర్తులు మరియు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కు సంబంధించిన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ యస్. మనోహరు పంచలింగాల గ్రామం నందు గల జిల్లా జైలును సందర్శించారు. అక్కడ ఉన్నటువంటి ఖైదీల వివరాలను సంబందిత జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు మరియు వారికి అందించే భోజన సదుపాయాలను స్వయంగా పరిశీలించి, పర్యవేక్షణ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఉచిత న్యాయసేవల గురించి వివరించారు. ఖైదీలతో మాట్లాడటానికి వచ్చే వారికి మాట్లాడే సదుపాయాన్ని పరిశీలించారు. ఉన్నత న్యాయ సేవ అధికార సంస్థ ఏర్పాటుచేసిన చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్ ద్వారా అందిస్తున్న మెరుగైన ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జైలు పర్యవేక్షణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన రైతులు ప్లాట్ల యజమానులు





**పెబ్బేరులో ప్లాట్ల,పొలం కబ్జా,మాఫియాలు**
**అధికారుల నిర్లక్ష్య ధోరణి**
**వెంచర్లు వేసిన వారు కూడా మమ్మల్ని మోసం చేశారు**

**పెబ్బేర్, జులై 18 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపాలిటీ టౌనులో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన రైతులు, ప్లాట్లు కొన్న యజమానులు, 20 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన ప్లాట్ల యజమానులు, .80 సంవత్సరాల మా పొలం మోకాపై వ్యవసాయం చేసుకుంటూ యజమానులుగా ఉన్నామని స్థానిక తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. మా దగ్గర పాసుబుక్కులు ప్లాటుకున్న డాక్యుమెంట్స్, మా దగ్గర అన్ని రకాల ప్రూఫ్స్ ఉన్నాయి,కనకదుర్గ,శ్రీనివాస వెంచర్ల లో దాదాపుగా 200కు పైగా ప్లాట్లు కొన్న వారే ఉన్నారు,ఆందోళన చెందుతూ, ఎక్కడో హైదరాబాదు కు చెందిన వాసులకు 3 వ్యక్తులకు మాఫీ ఇనామంటూ వనపర్తి ఆర్డిఓ కు ఆపిల్ చేశారన్నారు.వనపర్తి ఆర్డిఓ వాళ్ల పేరు ఎలా చేశారో మాకు అర్థం కావడం లేదు పెబ్బేరు ఎమ్మార్వో కూడా మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, కష్టపడి పని చేసుకుని సంపాదించుకున్న పొలం,ప్లాట్లు అన్యాళంగా ఎలా కట్టబెడుతుందని మండిపడ్డారు. ఎలాంటి అర్హత లేని వారికి ఓఆర్ఎస్ హక్కులు ఎలా కల్పిస్తారని, ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించి వారిని నిలదీస్తామన్నారు.

# వన్య ప్రాణి వేటగాళ్లను అరెస్ట్

**నాటు తుపాకి మందు గుండు సామాగ్రి స్వాధీనం**

**రుద్రవరం/ నంద్యాల, జులై 18 (పీపుల్స్ మోటివేషన్):-**


రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని అహోబిలం సెక్షన్ లో గల పావన నరసింహ స్వామి ఆలయ పరిసర ప్రాంతాలలో వన్యప్రాణులను వేటాడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నాటు తుపాకి మందు గుండు సామాగ్రిని ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం అహోబిలం సెక్షన్ డిప్యూటీ రేంజ్ అధికారి ముత్తుజావలి మాట్లాడుతూ ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు ఆదేశాల అహోబిలం సెక్షన్ సిబ్బందితో కలిసి ఉదయం 6 గంటలకు దిగు అహోబిలం నుండి బయలుదేరి అహోబిలంలోని పావనరసింహస్వామి గుడి దగ్గరకు చేరుకొని అక్కడ వన్య ప్రాణులను వేటాడడానికి సిద్ధంగా ఉన్న సవరం పిచ్చయ్య, సవరం వీరయ్య అనేఇద్దరూ వన్యప్రాణి వేటగాళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఒక నాటు తుపాకి మరియు మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి కోయిలకుంట్ల మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ రిమాండ్ కు ఆదేశించారన్నారు. ఈ దాడుల్లో మొబైల్ పార్టీ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ఎస్ నాగేంద్ర నాయక్, బీట్ ఆఫీసర్లు జి విజయవర్ధన్ వి ఎస్ నాగ హుస్సేనయ్య పాల్గొన్నారు.



# రైల్వే స్టేషన్ ముందు కొత్త రోడ్డు కూడా 40 అడుగుల వెడల్పు చేయాల్సిందే..!

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**నంద్యాల, జులై 18 (పీపుల్స్ మోటివేషన్):-**



నంద్యాల రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులలో భాగంగా చేపడుతున్న కొత్త రోడ్డు నిర్మాణం కూడా 40 అడుగుల వెడల్పు చేయాలని రైల్వే డీఆర్ఎం రామకృష్ణను కోరినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరి తెలిపారు. గురువారం ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి ఓ ప్రకటన ద్వారా తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం నంద్యాల రైల్వే స్టేషన్లో సుమారు రూ.25 కోట్లతో వివిధ ఆధునీకరణ అభివృద్ధి పనులు చేపడుతోందని, అందులో భాగంగానే రైల్వే స్టేషన్ ముందు నూనెపల్లె - మూలసాగరం వైపు వెళ్లేందుకు ఉన్న 40 అడుగుల ప్రధానరహదారి బదులు ప్రత్యామ్నయంగా పట్టణం వైపు మరో కొత్త రోడ్డు నిర్మాణం 30 అడుగుల వెడల్పుతో చేస్తున్నారని . పట్టణ జనాభా, వాహనాల సంఖ్య పెరిగి ప్రస్తుతం ఉన్న 40 అడుగుల రోడ్డు సరిపోవడం లేదని, నంద్యాల పట్టణ భవిష్యత్ అవసరాల దృష్ట్యా 40 అడుగుల రోడ్డును 60 అడుగులకు విస్తరణ చేయాల్సి ఉండగా ఆ రోడ్డుపై వాహనాల రాక పోకలు నిలిపి కొత్తగా 30 అడుగుల వెడల్పుతో నిర్మాణం చేసే రోడ్డుపై మళ్లించే ఏర్పాట్లు రైల్వే అధికారులు చేస్తున్నారన్న సమాచారంతో రైల్వే డీఆర్ఎం రామకృష్ణకు పట్టణ ప్రజల ఇబ్బంది, ట్రాఫిక్ కష్టాలు వివరించామని ఆమె తెలిపారు. ఉన్న 40 అడుగుల రోడ్డే సరిపోక అనేక ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొటున్న నంద్యాల రైల్వే ప్రయాణికులకు రోడ్డును వెడల్పు చేయాల్సిన అధికారులు 30 అడుగుల వెడల్పుతో కొత్త రోడ్డు వేయడం ఏమిటని ఎంపీ శబరి ప్రశ్నించారు. కొత్త రోడ్డు కూడా కనీసం 40 అడుగుల వరకు వెడల్పుతో నిర్మాణం చేస్తే బాగుంటుందని డీఆర్ఎం దృష్టికి తీసుకెళ్ళామని ఎం. పి డాక్టర్.బైరెడ్డి శబరి వివరించారు. నంద్యాల రైల్వే స్టేషన్ లో త్వరలో రైల్వే అధికారులతో ఆధునీకరణ పనుల పురోగతిపై సమీక్షా చేస్తామని ఆమె తెలిపారు.

# విద్య వ్యవస్థను మరింత పటిష్టం చేస్తాం..ఎం.పి బస్తిపాటి నాగరాజు





**కర్నూలు, జులై 18 (పీపుల్స్ మోటివేషన్):-**

విద్య వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు సమీపంలోని ట్రిపుల్ ఐ.టి, సిల్వర్ జూబ్లీ కళాశాలలను సందర్శించిన ఆయన, కాలేజీలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు... ఈ సందర్భంగా ట్రిపుల్ ఐ.టి కళాశాల రిజిస్ట్రార్ గురుమూర్తి కళాశాలలో కాంపౌండ్ వాల్ నిర్మించాలని, నీటి సమస్య ను పరిష్కరించాలని, అలాగే కళాశాల స్థలంలో ఉన్న విద్యుత్ హైటెన్షన్ వైర్లను తొలగించాలని ఎం.పి ని కోరారు..అనంతరం ఎం.పి నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో విద్యా రంగానికి సంబంధించిన సమస్యల పై ఇటీవలే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని కలవడం జరిగిందన్నారు...సీ.ఎం చంద్రబాబు విద్యకు పెద్ద పీట వేస్తున్నారని.. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో ని సమస్యలను పరిష్కరించి , విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కలిపించడంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తామని ఆయన తెలిపారు.

# పెద్దవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు

**భద్రాద్రి కొత్తగూడెం,జూలై18(పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం పరిధిలోని పెద్దవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. అధికారులు గేట్లు ఎత్తివేయడంతో ప్రాజెక్టు దిగువ భాగంలో ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరిగిపోయింది. దీంతో భద్రాద్రి కొత్తగూడెంలోని నారాయణపురం వద్ద 20 మంది కూలీలు వరదలో చిక్కుకున్నారు. సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. బాధితులను రక్షించేందుకు సీఎంవోతో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సంప్రదింపులు జరిపారు. హెలికాప్టర్ ద్వారా బాధితుల్ని రక్షించాలని ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం, రెస్క్యూ టీమ్ సహాయ చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల సూచించారు. గురువారం తెల్లవారుజాము నుంచి భద్రాచలం, బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో ఎడతెరపిలేకుండా వానకురుస్తున్నది. దీంతో భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం 21 అడుగులకు చేరింది. చర్ల వద్ద రహదారి పైకి నీరు చేరడంతో రాకపోలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. విద్యుత్ సరఫరా స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారిపై పైకి మూడు అడుగుల మేర వర్షం నీరు చేరడటంతో భద్రాచలం నుంచి దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# జన సైనికులకు ప్రమాద బీమా

- జనసేన సభ్యత్వం పొందిన ప్రతిఒక్కరికీ బీమా వర్తించేలా డిప్యూటీ సిఎం ఆదేశాలు
- ఆళ్లగడ్డలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించిన జనసేననాయకులు
- భద్రమైన భవితవ్యం కోసం జనసేన పార్టీ సభ్యత్వం తీసుకుందామని పిలుపు




**ఆళ్లగడ్డ, జులై 18 (పీపుల్స్ మోటివేషన్):-**

క్రీయాశీల సభ్యత్వ కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య గురువారం ప్రారంభించారు. %జు% సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ క్రియాశీల సభ్యత్వ కార్యక్రమం ఈనెల18 నుండి 28వ తేదీ వరకు నిర్వహిస్తామని చెప్పారు. జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు పార్టీలో ప్రత్యేక గుర్తింపుతో పాటు ప్రమాద రూపంలో గాయపడిన 50 వేల రూపాయలు, ప్రమాదవశాత్తు మరణించినా 5 లక్షల రూపాయలు బీమా వర్తించేలా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈ అవకాశం కల్పించారన్నారు. జనసేన కార్యకర్తల కుటుంబానికి భరోసాగా నిలబడాలని క్రియాశీల సభ్యత్వ కార్యక్రమాన్ని గత నాలుగు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు , వీర మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో కార్యకర్తల కోసం 5 లక్షల రూపాయలు బీమా వర్తింపజేసే ఏకైక పార్టీ జనసేన పార్టీ అని తెలియజేశారు. కొత్త క్రియాశీలక సభ్యత్వ నమోదుతో పాటు సభ్యత్వ రెన్యువల్ సభ్యత్వ నమోదు చేసుకుందామన్నారు. మార్పుకు పునాది వేద్దాం.. కష్టకాలంలో కుటుంబానికి ఆర్థికపరమైన భద్రమైన భవితవ్యానికి భరోసా కల్పించేలా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మైలారు శ్రీరాములు, వెంకటసుబ్బయ్య, బ్రహ్మేంద్ర కుమార్, ఆంజనేయులు, శివ, జగదీష్ నాయుడు, శీను తదితరులు పాల్గొన్నారు.

# గోపురం, ధ్వజస్తంభం నిర్మాణం కోసం భూమి పూజ



**రుద్రవరం/నంద్యాల, జులై 18 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల కేంద్రం రుద్రవరంలోని పడమటి వీధిలో వెలసిన ప్రతాపరుద్ర ఆంజనేయస్వామి గర్భగుడి పై భాగంలో గోపురం మరియుధ్వజస్తంభం నిర్మాణం కోసం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ, అర్చకుడు శివ స్వామి ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం ప్రతాపరుద్ర మహారాజు నిర్మించిన ఆంజనేయస్వామి గుడి పై భాగంలో గోపురము, ధ్వజస్తంభము లేకపోవడంతో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దల సహకారంతో దాదాపు రూ 5 లక్షల నిధులతో గోపురం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, కొల్లం పుల్లయ్య, అల్లడి శేఖర్, ఏరువా కృష్ణమూర్తి, అన్నదాత ఓబులయ్య, గుర్రప్ప, బాలు, శీను, ప్రసాద్,దస్తగిరి, వంకదార శ్రీనివాసులు, పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులు పరామర్శ ఆర్థిక సహాయం అందజేసిన విజయకుమార్



**యు కొత్తపల్లి/ పిఠాపురం, జూలై 18 (పీపుల్స్ మోటివేషన్):-**

ఉప్పాడ పంచాయతీ సురాడ పేటలో పిరమళ్ల అమ్మోరియ ఈ మధ్యకాలంలో అకాల మరణం చెందారు ఆ విషయం మీ అందరికీ తెలిసినదే దీనికి కారణంగా వారి కుటుంబ సభ్యుల యొక్క పరిస్థితి తెలుసుకొని ఉప్పాడ జనసేన పార్టీ నాయకులు గంటా విజయ్ కుమార్ కొంతమేర ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో జనసేన టీడీపీ నాయకులు పాల్గొని పార్టీ తరుపున వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సురాడ నాగేశ్వరరావు సురాడ తాతారావు సత్తిరాజు కారే రాజు గంటా సింహాద్రి ఎరిపిల్లి దనరాజు మడద రవి పరమల్ల కొండబాబు పాల్గొన్నారు.

# వైసీపీలో ఉండేదెవరు గోడ దూకేసేదెవరు ?

ఓటమి వైసీపీ ఇంటిగ్రిటీని దెబ్బతీసిందా? జగన్ పార్టీ ముక్కలుచెక్కలు కాబోతోందా? అంటే జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఔనన్న సమాధానమే వస్తోంది. వైసీపీ పూర్తిగా దివంగత వైఎస్సార్ లెగసీపైనే ఆధారపడి ఉంది. అంటే వైఎస్ కుటుంబ ఐక్యతే ఆ పార్టీకి బలం. అయితే ఇప్పుడు ఆ బలం వైసీపీకి లేదు. జగన్ తన ఐదేళ్ల పాలనతో చేతులారా వైసీపీ లెగసీనివదులుకున్నారు. కాదు కాదు దూరం చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత భవిష్యత్ లో పార్టీపై తన ఆధిపత్యానికి అడ్డువస్తారన్న అనుమానమో, మరోటో కానీ ముందు చెల్లి షర్మిలను,ఆ తరువాత తల్లి విజయమ్మనూ పార్టీకి దూరం చేశారు. వారంతట వారే పార్టీతో బంధాన్ని పుటుక్కున తెంచేసుకునేలా చేశారు. ఆ క్రమంలో చెల్లినీ, తల్లినీ కూడా అవమానించారు. దీంతో ముందు షర్మిల తెలంగాణకు వలస వెళ్లి తండ్రి వైఎస్ పేరుమీద ఆ రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేసుకుని తన రాజకీయాలు తాను చేసుకుంటూ సాగుతుంటే అందుకు కూడా జగన్ పలు ఆటంకాలు కల్పించారు. షర్మిలకు ఎటువంటి సాయం అందకుండా మోకాలడ్డారు. ఈ క్రమంలో తల్లి షర్మిల కూడా వైసీపీతో అనుబంధాన్ని తెంచుకుని,ఆ పార్టీ గౌరవాధ్యక్షురాలి పదవితో సహా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కుమార్తె షర్మిల పంచన చేరారు. సోదరుడి వేధింపుల కారణంగా షర్మిల తెలంగాణలో తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసేసి,ఆ పార్టీ ఏపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి సోదరుడికే సవాల్ విసిరారు. సరే షర్మిల ఫ్యాక్టర్ కూడా పని చేసింది. అంతకు మించి తన ప్రజావ్యతిరేక విధానాల కారణంగా జగన్ ను ఆయన పార్టీని ఏపీ ప్రజలు అధికారం నుంచి దించేశారు. దీంతో వైసీపీ మనుగడ ప్రశ్నార్థకమైంది. జగన్ ఒక్కడూ ఒక వైపు, వైఎస్ కుటుంబం మొత్తం మరో వైపు అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. దీంతో వైసీపీలో ఉండేదెవరు? గోడ దూకేసేదెవరు అన్న అనుమానాలు పార్టీలోనే వ్యక్తం అవుతున్నాయి.



నిన్నమొన్నటి దాకా జగన్ చూసి రమ్మంటే కాల్చి వచ్చినట్లు వ్యవహరించిన ఆ పార్టీ ఫైర్ బ్రాండ్ నేతలంతా సైలెంటైపోయారు. ఏ మాత్రం సందు చిక్కినా పార్టీ గోడదూకేయడానికి సిద్ధంగా ఉన్నారు. జగన్ కు అత్యంత సన్నిహితులుగా పేరుపొందిన వారు కూడా బీజేపీతో టచ్ లోకి వెళ్లారని అంటున్నారు. అలా వెళ్లిన వారిలో పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గన్నవరం మాజీ ఎంపీ వల్లభనేని వంశీ వంటి వారు ఉన్నారని పార్టీ వర్గాల నుంచే గట్టిగా వినిపిస్తోంది. ఈ తరుణంలో ఇడుపులపాయలో జరిగిన వైఎస్ జయంతి వేడుకలు వైఎస్ కుటుంబంలో ముగ్గురూ మూడు దారులు అన్న చందంగా జరిగాయి. వైఎస్ కుటుంబంలో ముగ్గురూ మూడు దారులు అన్నట్లుగా ఆ కార్యక్రమం జరిగింది. ఇడుపుల పాయలో జరిగిన వైఎస్ జయంతి కార్యక్రమం సాక్షిగా జగన్ వైఖరిని గమనించిన వారు కుటుంబంతో ఆయన సయోధ్య అసాధ్యమన్న అభిప్రాయానికి వచ్చేశారు. అంతే కాకుండా సొంత బాబాయ్ వైఎస్ వివేకా హత్యకేసులో నిందితుడైన అవినాష్ ను వెంటబెట్టుకుని ఆయన తిరగడంతో జగన్ వైఎస్అభిమానులకూ దూరమయ్యారు. ఇక ఇప్పుడు ఇంత కాలం ఏ అవినాష్ కు అయితే తాను రక్షణ కవచంగా నిలబడ్డారో అదే అవినాష్ కూడా రివర్స్ అయ్యేలా జగన్ అడుగులు ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. అసెంబ్లీకి వెళ్లడానికి ఇసుమంతైనా ఆసక్తి చూపని జగన్ దృష్టి ఇప్పుడు లోక్ సభపై పడిందని అంటున్నారు. అక్రమాస్తుల కేసుల నుంచి ఏదో మేరకు రక్ష కావాలంటే లోక్ సభ సభ్యుడిగా ఉంటేనే సాధ్యమౌతుందని ఆయన భావనగా చెబుతున్నారు. అందుకే పులివెందుల అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేసి కడప లోక్ సభ సభ్యునిగా పోటీలో దిగాలని జగన్ భావిస్తున్నట్లు గట్టిగా వినిపిస్తోంది. ఇందుకోసం ఆయన అవినాష్ ను కడప లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా చేయాల్సిందిగా ఒత్తిడి తీసుకువచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని చెబుతున్నారు. గతంలో కూడా వైఎస్ వివేకానందరెడ్డిపై ఇలాగే ఒత్తిడి తెచ్చి కడప లోక్ సభ సభ్యత్వా నికి దూరం చేసిన సంగతి విదితమే. అయితే ఇప్పుడు అవినాష్ అందుకు అంగీకరించే పరిస్థితి లేదని అంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కడప ఎంపీ సీటు తనకు రక్షణ కవచమని వైఎస్ అవినాష్ రెడ్డి బలంగా భావిస్తున్నారు. అయితే జగన్ ముఖ్యమంత్రి పీఠం చేజారడంతో అక్రమాస్తుల కేసుల్లో కేంద్రాన్ని మేనేజ్ చేసేందుకు పార్లమెంట్ కు వెళ్లడమొక్కటే మార్గమని జగన్ బలంగా విశ్వసిస్తున్నారు. దీంతో ఈ విషయంలో ఇరువురి మధ్యా విభేదాలు పొడసూపే అవకాశాలే ఎక్కువ ఉన్నాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అదే జరిగితే అంటే అవినాష్ కడప లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా చేయడానికి నిరాకరించి తమ్ముడుతమ్ముడే పేకాట పేకాటే అన్నట్లు రాజకీయం రాజకీయమే అంటే జగన్ పరిస్థితి ఏమిటన్న చర్చ ఇప్పుడు రాజకీయవర్గాలలో జోరుగా సాగుతోంది. మొత్తం మీద ఏరకంగా చూసినా ఎక్కడా కూడా జగన్ మాట నెగ్గే పరిస్థితులు కనిపించడం లేదు.

- జొన్నగిరి కృష్ణమూర్తి
సబ్ ఎడిటర్

# జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**

**పిఠాపురం, జూలై 18 (పీపుల్స్ మోటివేషన్):-**

జనసేన పార్టీ ఈ నెల 18 నుంచి క్రీయాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించాలని అధినేత పవన్ కల్యాణ్ ఆదేశించారు. వీటిని ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకొని విజయవంతం చేయాలని సీనియర్ జనసేన పార్టీ నాయకులు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమం ఇప్పటికే మొదలైందని పిఠాపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రి రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం నుండి క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయడం జరుగుతుందని వెంకటేశ్వర రావు అన్నారు. జనసేన పార్టీఅధినేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి అన్ని మండలాలకు సమాచారం అందించారుని. ఇప్పటికే జిల్లాల నియోజకవర్గాల ఇన్‌చార్జులు, వలంటీర్లకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించిన లాగిన్‌లు అందించారుఅని. గురువారం నుంచి గ్రామ, వార్డు, మండల స్థాయిల్లో సభ్యత్వ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసుకోనున్నారు అని గత ఏడాది దాదాపు ఆరున్నర లక్షల మంది జనసేన పార్టీ క్రీయాశీలక సభ్యులుగా చేరారు. ఈ ఏడాది పది లక్షల మందికి పార్టీ సభ్యత్వం కల్పించాలని పార్టీ నిర్ణయించిందిని తెలగంశెట్టి తెలిపారు. క్రియాశీలక సభ్యత్వం పొందే ప్రతి ఒక్కరికీ ప్రమాద, జీవిత బీమా కూడా అందించనున్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో... కొత్త సభ్యులను చేర్చుకోవడంతో పాటు, పాత సభ్యత్వాల రెన్యువల్ కూడా చేపట్టనున్నారు. జులై 18 నుంచి 28 వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనుందిఅని 5లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలగంశెట్టి తెలిపారు.





# తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**పెబ్బేర్ సుభాష్ చంద్రబోస్ చౌరస్తా లో పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**పెబ్బేరు, జులై 18 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరపట్టణ కేంద్రంలో సుభాష్ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, లక్షలోపు ఉన్న రైతులకు నేరుగా తమ అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని,లక్ష యాభై వేల రూపాయల వరకు ఈ నెల చివరి వరకు చేసి వచ్చే నెల మొదటి వారానికి రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టౌన్ అధ్యక్షులు కరపాకుల వెంకట్ రాములు యాదవ్,సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండరామిరెడ్డి,తోమాలపల్లి కృపాకర్ రెడ్డి,రాంపురం సహదేవుడు,మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం,వెంకటరత్నం నాయుడు,అయ్యవారిపల్లి ఆశాన్న నాయుడు,బునాదిపురం నరేందర్, బునాదిపురం విజయ్ గౌడ్, రాజశేఖర్ గౌడ్,పబ్బా విజయ వర్ధన్ గౌడ్,బాల్ రెడ్డి,కొత్తూరు శ్రీనివాస్ రెడ్డి, రామన్ గౌడ్,రణధీర్ రెడ్డి, గోవింద్,కోళ్ల భారత్ కుమార్,రాజ గౌడ్,శ్రీను,గంధం అంజి,నరేష్,మిద్దె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం । జులై । 19 । 2024
జనరల్ న్యూస్
05

## ఎన్ ఎల్ ఎమ్ పథకం ద్వార పారిశ్రామికవేతలుగా ముందుకు సాగుదాం






**ప్యాపిలి, జులై 18 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి మండలం హుసేనాపురం గ్రామం లో జరిగినటువంటి గొర్రెల పెంపకం దారులు మరియు గొర్రెల పెంపక పారిశ్రామిక వేతలు అనే కార్యక్రమం లో పాల్గొన్న మన ముక్య అతిది వై. నాగేశ్వరరావు యాదవ్ (తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర గొర్రెలు మరియు మేకలు ఫెడరేషన్ చెర్మన్ ఆంధ్రప్రదేశ్.)మాట్లాడుతూ పెంపకం దారులకి బ్యాంకు ల నుండి పొందగలేగే రుణాల గురించి మరియు మొదలగు విషయాల గురించి చర్చించటం జరిగింది,అలాగే వారికి వున్నటువంటి సమస్యలను తీసుకుని యే విదమైన బ్యాంకు రుణాలను పొందగలరు, గొర్రెలకు,మేకలకు ఏ విదమైన పోషకాహారాలు అందిచాలి ,వాటి వృద్ధి నీ ఎలా పెంచాలి అనే దానిమీద చర్చింటము జరిగింది.ఇ కార్యక్రమంలో డా.వెంకరెడ్డి, డా.శ్రీనివాస రెడ్డి, డా.ప్రశాంతి,డా.జాహ్నవి డా.సుబ్బారెడ్డి, ఈ సభలో పాల్గోనటం జరిగింది.

## గురుపౌర్ణమి కోసం రఘువీరా భిక్షాటన

**ప్రజలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని వెల్లడి**

**అనంతపురం,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆయన పేరు తెలియని వారు ఉండరు. మాజీ మంత్రిగా.. మాజీ పిసిసి అధ్యక్షులుగా పనిచేసిన రఘువీరారెడ్డి భిక్షాటన చేస్తున్నారు. అనంతపురం జిల్లాలోని నీలకంతాపురంలో సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి వీధుల వెంబడి తిరుగుతూ.. ఇంటింటికీ వెళ్లి బిక్షాటన చేపట్టారు. మడకశిర పట్టణంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో ఈనెల 21 జరగనున్న గురు పౌర్ణమి వేడుకల్లో ప్రజలందరినీ భాగస్వాములను చేసేందుకు.. రఘువీరారెడ్డి బిక్షాటన చేశారు. గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించేందుకు భక్తులు, ప్రజలతో కలిసి జోలె పట్టి భిక్షాందేహి.. అంటూ భిక్షాటన చేశారు. గ్రామస్తులను బియ్యం, డబ్బులు, నిత్యవసర సరుకులను భిక్షగా స్వీకరించారు. తమరు తలుచుకుంటే గురు పౌర్ణమి వేడుకలను సొంత ఖర్చులతోనే నిర్వహించే స్తోమత ఉంది కదా అని రఘువీరారెడ్డిని అడిగితే.. సొంత ఖర్చులతో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించే స్తోమత ఉన్నప్పటికీ.. ప్రజలందరినీ, బాబా భక్తులను గురుపౌర్ణమి వేడుకల్లో భాగస్వామ్యం చేసేందుకే భిక్షాటన కార్యక్రమం చేపట్టా అన్నారు.

## చెరువు మరమ్మత్తులను ప్రారంభించండి: మంత్రి

**అనంతపురం,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

చెరువు మరువుల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని మంత్రి సవితమ్మ ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. రొద్దం మండలంలోని గురువారం ఆమె కొగిర చెరువు, పెడకోడిపల్లి చెరువు మరువలను పరిశీలించారు. ఈ సందర్భంగా బీసి సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత , జౌళి శాఖా మంత్రి సవితమ్మ చెరువు మరువులను పరిశీలించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాగులో.. కొట్టుకుపోయిన కారు

**ఐదుగురిని సురక్షితంగా ఒట్టుకు చేర్చిన పోలీసులు**



**ఏలూరు, జూలై 18 (పీపుల్స్ మోటివేషన్):**

భారీ వర్షాలతో ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలోని ఓ వాగులో కారు కొట్టుకుపోయిన ఘటనలో అందులోని ఐదుగురూ సురక్షితంగా బయటపడ్డారు. బాధితులను అతికష్టం మీద గ్రామస్థులు, పోలీసులు ఒడ్డుకు తీసుకొచ్చారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది వచ్చే లోపే.. పోలీసులు స్థానికుల సహాయంతో బాధితులను ఒడ్డుకు చేర్చారు. అశ్వారావుపేట నుంచి వేలేరుపాడు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కొట్టుకుపోయిన కారులో ఇద్దరు మహిళలు సహా ఐదుగురు

# రాష్ట్రంలో ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని తీసుకువస్తాం

**కబ్జాదారులే యజమానులమని నిరూపించుకోవాలి**
**రాష్ట్రంలో 1.75లక్షల ఎకరాల భూమిని వైసిపి వారు కాజేశారు**
**డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి**



**డోన్, జులై 18 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్ర వ్యాప్తంగా గత అయిదేళ్ల కాలంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు 1.75లక్షల ఎకరాల భూమిని కాజేశారని డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. ఆయన గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ అయిదేళ్ల జగన్ పాలనపై విరుచుకుపడ్డారు. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ వైసిపి నాయకులు గద్దల్లా వాలిపోయి కాజేసే వారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తమ భూమిని కాపాడుకోవడానికి భూ యజమానులు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది నిరుపేద, మధ్య తరగతి ప్రజలు భూ కబ్జాకారుల నుంచి తమ భూములను కాపాడుకోలేక వారి వేధింపులను తాళలేక ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు అనేకం ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. భూ కబ్జాదారులకు అనుకూలించే విధంగా గత వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టం అమలులోకి వచ్చి ఉంటే సామాన్యుల భూములు వైసిపి నేతల పరమయ్యేవని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు చేశామని తెలిపారు. దీని వల్ల భూ యజమానులకు మంచి జరిగిందన్నారు. భూ కబ్జాకారుల నుంచి పేదల భూములను కాపాడేందుకు ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ చట్టం ప్రస్తుతం గుజరాత్ రాష్ట్రంలో అమలులో ఉందని ఆయన వెల్లడిరచారు. దీనిపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో అధ్యయనం చేస్తోందని పేర్కొన్నారు. త్వరలోనే ఈ చట్టం అమలులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ తరువాత భూ కబ్జా చేసిన వారే ఆ భూమి తమదేనని వారే నిరూపించుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. కబ్జా దారులే భూమి తమదేనని నిరూపించేకునే వరకు భూమిని స్వాధీనం చేసుకునే అవకాశం లేదని ఆయన అన్నారు. గత అయిదేళ్ల కాలంలో వైసిపి నేతలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని భూములు, ఇసుక, గనులు వంటి వాటిని కాజేశారని మండిపడ్డారు. ఆయా శాఖల నుంచి పూర్తి వివరాలు, ఆధారాలతో శ్వేత పత్రాలను విడుదల చేస్తున్నామని కోట్ల సూర్య అన్నారు. వైసిపి నేతలు కాజేసిన భూముల విలువ సుమాను రూ.35 వేల కోట్లకు పైగా ఉంటుందని ఆరోపించారు. జగనన్న కాలనీల పేరుతలో మరో 9వేల ఎకరాల భూమిని సొంతం చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక దోపిడీలో సుమారు రూ.10వేల కోట్ల మేర ప్రజాధనం వైసిపి గద్దల జేబుల్లోకి చేరిందని మండిపడ్డారు. గ్రామాలు, పట్టణాల్లో పేదల కోసం నిర్మించే ఇళ్ల కాలనీలు ఎక్కడ రావాలో వైసిపి నేతలే నిర్ణయించే వారని ఆయన అన్నారు. పేదలను బెదిరించి తక్కువ ధరకు కొనుగోలు చేయడం, లేదంటే కబ్జా చేయడం ద్వారా ఆ భూములను సొంతం చేసుకొని అవే భూములను ప్రభుత్వానికి అధికధరకు విక్రయించే ప్రజా ధనాన్ని లూటీ చేసే వారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి కార్యాలయాల కోసం నామ మాత్రపు లీజు పేరుతో ఏకంగా 33ఏళ్ల కాలానికి భూములను అద్దెకు తీసుకొని రూ.300కోట్లకు పైగా కాజేయాలని ప్రయత్నం చేశారని ఆయన తెలిపారు. భూములను అక్రమంగా కాజేసి ప్రజా ధనాన్ని కొల్లగొట్టిన వారి నుంచి ఆ సొమ్మును వసూలు చేసి ప్రభుత్వ ఖజానాలో జమ చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విశాఖపట్టణంలోని రుషికొండపై జగన్ కోసం రూ.500కోట్ల ప్రజా ధనంతో ఒక ప్యాలెస్ నిర్మించారని ఆయన గుర్తు చేశారు. వైసిపి నాయకులు కొండలను మింగి గుండ్లు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందని దీని వల్ల భవన నిర్మాణ కార్మికులు ఉపాధిని కోల్పోయాలని గుర్తు చేశారు. చంద్రబాబు నాయకత్వంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తీసుకువచ్చామని తెలిపారు. దీని వల్ల సామాన్యుడు సొంత ఇంటి నిర్మాణానికి తక్కువ ఖర్చుతోనే ఇసుక లభిస్తుందని అదే సమయంలో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత అయిదేళ్ల కాలంలో వైసిపి నాయకులు కాజేసిన ఇసుకతో 10లక్షల ఇళ్లను నిర్మించవచ్చని ఆయన అంచనా వేశారు. రాష్ట్రంలో పంచ భూతాలను మింగిన వైసిపి నేతల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకొన్న ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

# నర్సాపురం ఎంపీడీఓ అదృశ్యంపై సిఎం చంద్రబాబు ఆరా

**కటుంబ సబ్యులకు ఫోన్ చేసి భరోసా**
**ఘటనపై దర్యాప్తు చేస్తామని వెల్లడి**
**దర్యాప్తు చేసి వివరాలు వెల్లడించాలని కలెక్టర్‌కు ఆదేశం**

**అమరావతి,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

నర్సాపురం ఎంపీడీఓ వెంకటరమణారావు కుటుంబసభ్యులతో

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. 4 రోజుల నుంచి ఆచూకీ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కుటుంబ సభ్యులకు సీఎం ఫోన్ చేసి ధైర్యం చెప్పారు. రమణారావు చివరిగా ఇంటి నుంచి వెళ్లేటప్పుడు ఏం చెప్పారు..? ఆయన ఒత్తిడికి గురవ్వడానికి గల కారణాలు ఏంటి..? అని సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో పలు విషయాలను సీఎంకు.. ఆయన కుటుంబ సభ్యులు నిశితంగా వివరించారు. కొద్ది రోజులుగా వెంకటరమణారావు తీవ్ర ఒత్తిడితో ఉన్నారని ఎంపీడీఓ సతీమణి సునీత తెలిపారు. ఉద్యోగ సంబంధిత విషయాల్లో ఇబ్బంది పడ్డారన్నారు. ఆమెతో పాటు, కుమారుడు సాయిరాంతో ఫోన్‌లో చంద్రబాబు మాట్లాడారు. గతంలో ఎప్పుడైనా ఏవైనా అంశాలు మీ దృష్టికి తెచ్చారా అని సీఎం అడిగారు. ఈ ఘటనపై పూర్తి దర్యాప్తు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. నిజాయితీ పరుడు, సమర్థుడైన అధికారి ఆచూకీ లేకుండా పోవడంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. వెంకట రమణారావు కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబం వద్ద ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణితో కూడా మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఎప్పటికప్పుడు సీఎం కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కలెక్టర్‌కు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 15న రాత్రి మచిలీపట్నం రైల్వేస్టేషన్ వద్ద ద్విచక్రవాహనాన్ని ఎంపీడీవో వెంకటరమణా రావు పెట్టారు. ఆ తర్వాత టికెట్ తీసుకుని రైలు ఎక్కేశారు. దీనికి సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను పోలీసులు సంపాదించారు. ఇక ఆయన విజయవాడలో రైలు దిగారు. ఆయన ఫోన్ సిగ్నల్స్ మాత్రం ముత్యాలంపాడు వద్ద ఆగిపోయాయి. ఈ ముత్యాలంపాడుకు సమీపంలోనే ఏలూరు కాలువ ఉండడంతో దానిలో దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల 16వ తేదీ వెంకటరమణారావు పుట్టినరోజు కావడంతో అదే రోజున 'ఈ రోజు నా పుట్టిన రోజు. నేను చనిపోయే రోజు కూడా' అదే అంటూ కుటుంబ సభ్యులకు మెసేజ్ పెట్టారు. తనను తాను మాజీ విప్ ప్రసాదరాజు ఇబ్బంది పెడుతున్నారని.. కాబట్టి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్టుగా కుటుంబసభ్యులకు ఎంపీడీవో వాట్సాప్‌లో నోట్ పంపారు. బోటింగ్ కాంట్రాక్టర్‌ను రూ.55లక్షలు ఫెర్రీ లీజు బకాయిలు చెల్లించాలని అడిగితే బెదిరిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. గత చీఫ్ విప్ ప్రసాదరాజు అండదండలతోనే వారు డబ్బులు చెల్లించలేదని, గత మూడున్నర నెలల నుంచి నిందితులు తీవ్రంగా ఇబ్బందులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఏ తప్పూ చేయకపోయినా మానసిక క్షోభ అనుభవిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. బకాయిలు రికవరీ చేయకపోవడం వల్ల తనను బాధ్యుడిని చేసే అవకాశం ఉందని, తనకు ఉద్యోగమే జీవనాధారం అంటూ బాధను వెల్లగక్కారు. నిందితులు బకాయి డబ్బు చెల్లించేలా చూసి న్యాయం చేయాలంటూ ఆయన లేఖలో కోరారు. నరసాపురం ఎంపీడీఓ వెంకట రమణా రావు అదృశ్యం కేసులో మిస్టరీ కొనసాగుతోంది. అదృశ్యమయ్యి నాలుగురోజులు అవుతున్నా ఆచూకీ దొరకడం లేదు. విజయవాడ మధురానగర్ వద్ద కాల్వలోకి దూకి ఉంటాడనే అనుమానంతో గాలింపు కొనసాగుతోంది. వెంకట రమణారావుకు తరచుగా తెలియని వ్యక్తి నుంచి ఫోన్ కాల్స్ వచ్చినట్టుగా తెలుస్తోంది. ఆ సమయంలో తీవ్ర ఆందోళనకు గురయ్యేవారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈ నెల 15న రాత్రి 10 గంటలకు వెంకట రమణారావు అదృశ్యమయ్యారు. ఆయన అదృశ్యంపై కుటుంబ సభ్యులు పెనుమలూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## తూర్పులో ఎడతెరిపిలేని వర్షాలు

**జలదిగ్బంధంలో పలు ప్రాంతాలు**

**కాకినాడ,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

గత రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తూర్పు గోదావరి జిల్లాలో పలు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లు, డ్రైన్లు పూర్తిగా జలమయమయ్యాయి. డ్రైనేజీలు పూర్తిగా నిండిపోవడంతో రోడ్లపై నుండి భారీ వరద నీరు ప్రవహిస్తున్నాయి. ఇళ్ళ ముందు వరద నీరు చేరింది. పలు ప్రాంతాల్లో ప్రజల జీవనం స్తంభించిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. నల్లజర్ల మండలం ఆవుపాడు వద్ద పోలవరం కుడి కాలువ గట్టు ధ్వంసమైంది. నల్లజర్లలో కురుస్తున్న భారీ వర్షాలకు విద్యార్థులు అనేక ఇక్కట్లు పడ్డారు. తల్లిదండ్రులు వారిని, బడికి పంపేందుకు నానా అవస్థలు పడ్డారు. ఒకే మోటారు సైకిల్ పై ముగ్గురు పిల్లలు ఎక్కించుకుని మూడు గొడుగులతో తడుస్తూ ఓ తండ్రి ప్రయాణం చేస్తున్న దృశ్యం పలువురిని ఆశ్చర్యపరిచింది. గురువారం ఉదయం అనంతపల్లి హైస్కూల్ కు ఆ విద్యార్థులను తండ్రి ఎలాగైతే గమ్యానికి చేర్చాడు. వర్షాకాలం ప్రమాదపు అంచుల్లో విద్యార్థుల ప్రయాణాలు చేస్తున్నారు. అధికారులు ఇటువంటి సమయంలో సెలవు ప్రకటిస్తే బాగుంటుందని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీశైలంలో చిరుత సంచారం - భక్తుల ఆందోళన

**శ్రీశైలం,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలంలో మరోసారి చిరుత కలకలం సృష్టించింది.. పాతాళగంగ పాత మెట్ల మార్గం వెళ్లే వైపు చిరుత సంచారం కలకలం రేపింది. పాత మెట్ల మార్గం ఆనుకొని ఉన్న అటవీప్రాంతంలో నుండి చిరుత బయటకు వచ్చి.. రోడ్డు వద్ద డివైడర్ పైకి రావడంతో అటుగా వెళ్తున్న స్థానికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. చిరుత చాలాసేపటి వరకు డివైడర్ పై కూర్చొని పక్కనే ఉన్న అటవీ ప్రాంతంలోకి చిరుత వెళ్లిపోయింది.. అయితే, జనావాసం తిరుగుతున్న ప్రాంతంలో చిరుత బయటకు రావడంతో.. పాత మెట్ల మార్గంలోని స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. యితే, గతంలోనూ ఇదే ప్రాంతంలో పలుమార్లు చిరుత సంచరించగా అప్పట్లో అటవీశాఖ అధికారులు డోలు శబ్దాలు చేయించడంతో తర్వాత చిరుత కనిపించకుండా పోయింది.. కానీ, మళ్లీ అదే తరహాలో ఇప్పుడు అదే ప్రాంతంలో తిరుగుతుండడంతో స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు.. ఇప్పుడు కూడా అటవీశాఖ అధికారులు స్పందించి చిరుత.. నివాస ప్రాంతాల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## పిన్నెల్లికి కోర్టు షాక్

**బెయిల్ పిటిషన్ తిరస్కరణ**

**నెల్లూరు/అమరావతి,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

మాచర్లలో జరిగిన ఘటనలపై వైసీపీ మాజీ శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి కోర్టు బెయిల్ నిరాకరించింది. నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలుమార్లు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా షాక్ తగిలిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మరోసారి కూడా బెయిల్ ఇవ్వడానికి న్యాయస్థానం నిరాకరించింది. పిన్నెల్లి బెయిల్ పిటిషన్‌ను న్యాయమూర్తి కొట్టేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యేకు బిగ్ షాక్ తగిలినట్లయ్యింది. కాగా.. ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా పిన్నెల్లి ఉన్నారు. ఈవీఎం ధ్వంసం, సీఐపై దాడి, టీడీపీ ఏజెంట్లపై దౌష్ట్యానికి పాల్పడిన కేసుల్లో జూన్-26న నరసరావుపేటలో ఆయన్ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో ఆయన వేసిన పిటిషన్లు పలుమార్లు తిరస్కరణకు గురయ్యాయి. ఆ వెంటనే పోలీసులు రంగంలోకి దిగి.. అరెస్ట్ చేశారు. పోలింగ్ రోజు, ఆ తర్వాత మొత్తం పిన్నెల్లిపై 14 కేసులు నమోదయ్యాయి. వీటిలో మూడు హత్యాయత్నం కేసులు ఉన్నాయి. పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను ధ్వంసం చేస్తున్న సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చింది కాబట్టి పిన్నెల్లిపై పోలీసులు అరెస్టు చేయగలిగారు. అదే గనుక ఈ దృశ్యాలు బయటకు రాకుంటే పిన్నెల్లి చేసిన సవాలక్ష పాపాల్లాగే ఈ నిజం కూడా సమాధి అయిపోయేదే. ఎన్నికలు జరిగిన మే 13వ తేదీన కేపీ గూడెం, రాయవరం పోలింగ్ బూత్‌లపై దాడులు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న టీడీపీ ఏజెంట్లపై హత్యాయత్నం చేశారు. పోలింగ్ రోజున పల్నాడు జిల్లా, రెంటచింతల మండలం, పాలువాయి గేటు పోలింగ్ కేంద్రానికి తాను వెళ్లలేదని, ఈవీఎం పగులగొట్టలేదని, అసలు నంబూరి శేషగిరిరావు ఎవరో తనకు తెలియదని పోలీసు విచారణలో పిన్నెల్లి చెప్పడం గమనార్హం. అసలు ఆరోజు తన వెంట గన్‌మెన్ కూడా లేరని చెప్పారాయన. మొత్తానికి చూస్తే.. పిన్నెల్లికి ఇప్పట్లో బెయిల్ వచ్చే పరిస్థితి కనిపించట్లేదని న్యాయ నిపుణులు చెబుతున్నారు

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# పుంగనూరులో ఉద్రిక్తత పరిస్థితి

**ఎంపి మిథున్ రెడ్డి రాకతో టిడిపి ఆందోళన**



**చిత్తూరు,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

చిత్తూరు జిల్లా పుంగనూరులో ఉద్రిక్తత పరిస్థితి చోటుచేసుకుంది. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి పుంగనూరుకు వచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంటికి చేరుకున్నారు. ఇరు వర్గాలు రాళ్లు దాడులు చేసుకున్నారు. టమోటాలు, కోడిగుడ్లతో దాడి చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. ఏడు కార్లు ధ్వంసం చేశారు. పోలీసులు ఇరు వర్గాలను అదుపు చేయుటలో విఫలమయ్యారు. అక్కడ పరిస్థితి ఉద్రిక్తతంగా ఉన్నది. మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంటికి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి వచ్చారు. వెంటనే టీడీపీ శ్రేణులు అక్కడికి చేరుకుని మిథున్ రెడ్డి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. మిథున్ రెడ్డి పుంగనూరు వస్తున్నారన్న విషయం తెలుసుకున్న టీడీపీ కూటమి శ్రేణులు రెడ్డప్ప ఇంటికి భారీగా చేరుకున్నారు. మరోవైపు వైసీపీ శ్రేణులు సైతం రెడ్డప్ప ఇంటికి చేరుకోవడంతో ఒక్కసారిగా ఉద్రిక్తవాతవరణం నెలకొంది. మరోవైపు వైసీపీ నాయకులు టీడీపీ శ్రేణులపై రాళ్లు రువ్వడంతో 9 మంది టీడీపీ నాయకులకు గాయాలయ్యారు. వైసీపీ నేతలు రాళ్లతో దాడి చేయడంతో టీడీపీ శ్రేణులు సైతం ఎదురుదాడికి దిగడంతో వైసీపీకి చెందిన ఐదు వాహనాల అద్దాలు ధ్వంసమయ్యాయి. వైసీపీ నేతల రాళ్ల దాడిలో ఇద్దరు మీడియ ప్రతినిధులకు గాయాలయ్యాయి. మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంట్లో కార్యకర్తలతో సమావేశమయ్యేందుకు మిథున్ రెడ్డి చేరుకున్నారు. ఈక్రమంలో టీడీపీ కూటమి నేతలు రెడ్డప్ప ఇంటికి చేరుకోవడంతో పోలీసులు అడ్డుకున్నారు. రెడ్డప్ప ఇంటి నుంచి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని బయటకు పంపించేందుకు పోలీసులు ప్రయత్నించారు. వైసీపీ శ్రేణుల రాళ్లదాడిలో గాయపడిన పలువురు టిడిపి కార్యకర్తలు, నాయకులకు స్థానిక ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన ఒకరిద్దరిని తిరుపతి సిమ్స్ హాస్పిటల్‌కి తరలించారు. వైసీపీ నేతలు ఉద్దేశపూర్తకంగా తమను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నారు. దాడిని టీడీపీపై నెట్టే ప్రయత్నం చేయడం ద్వారా శాంతిభద్రతల సమస్యల తలెత్తేలా వైసీపీ కుట్ర చేస్తుందా అనే అనుమాలు కలుగుతున్నాయని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఎ÷-లాన్ ప్రకారం భవనం పైనుంచి వైసిపి నాయకులు తమ కార్యకర్తలపై దాడి చేసినట్లు అనుమానం. ముందస్తు సమాచారం లేకుండా రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పుంగనూరుకు రావడంతో వివాదం నెలకొన్నట్లు తెలుస్తోంది. మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంటికి చేరుకోవడంతో ఆయనతో పాటు వైసీపీ శ్రేణులు భారీగా చేరుకున్నారు. మిథున్ రెడ్డి వస్తున్న విషయం తెలియడంతో కొందరు టీడీపీ నాయకులు అక్కడికి చేరుకున్నారు. ఈక్రమంలో వైసీపీ శ్రేణులు రాళ్లు విసరడంతో అసలు గొడవ మొదలైంది. మొదట వైసీపీ నాయకులు టీడీపీ కార్యకర్తలపై రాళ్లు రువ్వడంతో.. విషయం పార్టీ శ్రేణులకు తెలపడంతో భారీగా పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. దీంతో ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

## జగన్నాథ ఆలయంలో రాజకోట రహస్యం

**ఎన్నో విశేషాలకు నిలయం పూరీక్షేత్రం**



**భువనేశ్వర్,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

భారతీయ సంస్కృతిలో అదో అద్భుతం. అలాంటి పుణ్యక్షేత్రం ఇప్పుడు అపూర్వమైన భాండాగారాంతో ప్రపంచం దృష్టిని ఆకర్శిస్తోంది. రత్నభాండాగారాన్ని తెరిచి, రహస్య ప్రదేశాలకు తరలించారు. ఇందులో సొమ్ము ఎంతటి విలువ కలిగి ఉందో అన్నది చర్చగా మారింది. నిజానికి పూరీ క్షేత్రం అంతా అద్భుతమే. పౌరాణిక- చారిత్రిక ప్రాధాన్యం కలిగిన పుణ్యక్షేత్రం. పూరీ. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఒకానొక దివ్యయాత్రా ధామం. అక్కడ విగ్రహం నుంచి ప్రసాదం వరకూ అంతా విశిష్టమే. ఆషాడ మాసంలో జరిగే జగన్నాథ రథయాత్ర మహిమ కూడా అలాంటిదే. మన సంస్కృతీ- సంప్రదాయాల కూ ఇక్కడి యాత్రకూ సంబంధమేంటి? జగన్నాథుడు దేవేరులతో కాక సోదర-సోదరీ మణులతో దర్శనమిస్తాడు ఎందుకు.. వైష్ణవాలయాల్లో పూరీ జగన్నాథ్ కి విశిష్ట స్తానముంది. ఆదిశంకరుల వారి దృష్టిలో ఈ క్షేత్రానికి విశేష ప్రాముఖ్యత వుంది. 17వ శక్తి పీఠంగా ఇక్కడి విమలాదేవి పూజలందు కుంటోంది. శివకేశవ తత్వానికి ప్రతీక. వైష్ణవ శక్తికి కేంద్రంగా భక్తుల నీరాజనాలందుకుంటోన్న వైభవ క్షేత్రం పూరీ. ప్రతి హిందువూ తన జీవితకాలంలో ఒక్కసారైనా దర్శించి తీరాలనుకునే ఒకానొక దివ్యధామం. చార్ ధామ్ క్షేత్రాల్లో అత్యంత ప్రధానమైంది.జగన్నాథ రథయాత్ర విశేషాల సమాహారం. అందులో ప్రతిదానికీ ఓ వైశిష్ట్యం వుంది. రథయాత్రలో జగన్నాథుని రథాన్ని 'నందిఘోష్' గా వ్యవహరిస్తారు. ఎరుపు, పసుపు రంగులతో చేయబడిన దివ్య వస్త్రాలతో అలంకరించబడిన ఈ రథం 45 అడుగుల ఎత్తు కలిగి ఉంటుంది. దీనికి పదహారు చక్రాలుంటాయి. బలభద్రుడి రథాన్ని 'తాళ్‌ధ్వజ్' పేరుతో పిలుస్తారు. ఎరుపు, ఆకుపచ్చ రంగులతో ఉన్న దివ్య వస్త్రాలతో దీన్ని అలంకరిస్తారు. దీని ఎత్తు 44 అడుగులు. తాళ ధ్వజ్ కు 14 చక్రాలు ఉంటాయి. అదేవిధంగా సుభద్రాదేవి రథాన్ని 'దర్ప దళన' అంటారు. ఈ రథానికి 12 చక్రాలుంటాయి. జగన్నాథుడు ఎన్ని ఆటంకాలనైనా దాటుకుని తన భక్తజనాన్ని కలుసుకోడానికి పెద్ద పెద్ద చక్రాలను రథానికి పూన్చుకుని అంగరంగ వైభవంగా వస్తాడు. అందుకే వాటికి 'జగన్నాథ రథచక్రాల్' అన్న పేరొచ్చింది. పూరీ జగన్నాథ ఆలయ గోపురపు అంచు మీద.. సుదర్శన చక్రం దర్శనమిస్తుంది. ఇది నారాయణ రూపంలో నాలుగోది. దీనిపై ఒక పసుపు జెండా ఎగురుతూ కనిపిస్తుంది. దీనిలోని ఎరుపు గుర్తు జగాన్నాథుడు ఆలయంలోనే వున్నాడని సూచిస్తుందని భావిస్తారు. పూరీ ఎంతటి ప్రసిద్ధ క్షేత్రమంటే, ఇప్పటి వరకూ ప్రతి హైందవ మతాచార్యుడూ ఈ క్షేత్ర దర్శనం చేశారు. ఒక్క మాధవాచార్యులు తప్ప.. ఈ క్షేత్రాన్ని ప్రముఖ ఆచార్యులందరూ దర్శించారు. ఆదిశంకరాచార్యులు ఇక్కడ గోవర్ధన మఠాన్ని స్థాపించారు. అలాగే రామానుజాచార్య, నింబర్కాచార్యులతో పాటు గుడియ వైష్ణవ మతానికి చెందిన అనేక మఠాలను ఇక్కడ చూడవచ్చు. శ్రీపాద వల్లభాచార్య కూడా పూరీని సందర్శించి నప్పుడు.. ఇక్కడ తన భైఠకాన్ని ఏర్పరుచుకున్నారు. గురునానక్, కబీర్, తులసీదాస్ లు కూడా ఈ స్థలాన్ని దర్శించిన ఆధారాలున్నాయి. ఇలాంటి విశేషాలకు తోడు ఇప్పుడు రత్నభాండాగారం తోడయ్యింది. దానిని వెలికితీస్తే కోట్ల రూపాయల సంపద బయటకు వస్తుంది.

## దొరకని ఎంపీడీవో వెంకటరమణ ఆచూకీ

**ముమ్మరంగా గాలింపు చేపట్టిన పోలీసులు**



**భీమవరం,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

నరసాపురం ఎంపీడీవో వెంకటరమణ ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. విజయవాడలోని ఏలూరు కాలువలో రెండు రోజులుగా పోలీసులు గాలింపు చేపట్టారు. ఎంపీడీవో చివరిసారిగా మచిలీపట్నం రైల్వే స్టేషన్ నుంచి నేరుగా మధురానగర్ స్టేషన్‌లో దిగినట్లు పోలీసులు గుర్తించారు. రైల్వేస్టేషన్ నుంచి కాల్వకట్ట వరకు సుమారు 2 కిలోమీటర్లు ఆయన నడిచినట్లు చెప్పారు. అర్ధరాత్రి సమయంలో కాలువలోకి దూకి ఉంటా రని పోలీసులు అనుమానిస్తున్నారు. ఫోన్ సిగల్ ఆధారంగా ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఒక వ్యక్తి నీళ్లలో దూకినట్లుగా పెద్దగా శబ్దం వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. తండ్రి ఆచూకీ కోసం బుధవారం ఆయన కుమారులు ఏలూరు కాల్వ కట్టపైనే ఎదురుచూశారు. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కేసరపల్లి నుంచి విజయవాడ వైపు గాలిస్తున్నారు. రెండు బోట్లలో 30 మంది సిబ్బంది ఇందుకోసం పనిచేస్తున్నారు. రోవైపు ఎంపీడీవో అదృశ్యంపై ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ఈ కేసు విచారణ వేగవంతం చేయాలని ఆదేశించారు. అదృశ్యానికి కారకులైనవారిని కఠినంగా శిక్షించాలని ఆదేశించారు.

## నార్సింగ్ డ్రగ్స్ కేసు రిమాండ్ రిపోర్టు

**బయటకు వచ్చిన కీలక విషయాలు**
**ఇందులో 20మందిని నిందితులుగా చేర్చిన పోలీసులు**

**హైదరాబాద్,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

నగరంలో సంచలనంగా మారిన నార్సింగ్ డ్రగ్స్ కేసు రిమాండ్ రిపోర్టులో ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి. నార్సింగి డ్రగ్స్ కేసు రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలు వెల్లడించారు. ఇందులో 20 మందిని నిందితులుగా పేర్కొన్నారు. వీరిలో ఏడుగురు పెడ్లర్లు, 13 మంది వినియోగదారులున్నారని తెలిపారు. కేసులో ఏ10గా ప్రముఖ సినీనటి రకుల్ ప్రీత్ సోదరుడు అమన్‌ప్రీత్ సింగ్‌ను పేర్కొన్నారు. రిమాండ్ రిపోర్టు ప్రకారం డ్రగ్స్ నైజీరియా నుంచి ఢిల్లీ, హైదరాబాద్, ఏపీలోని పలు ప్రాంతాలకు చేరుతోంది. ఎబుకా, ఆనౌహ బ్లెస్సింగ్, ఫ్రాంక్లిన్, అజీజ్, గౌతమ్, వరుణ్ ద్వారా వీటి సప్లై జరుగుతోంది. వరుణ్, గౌతమ్, షరీఫ్ తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. పెడ్లర్లకు కావాల్సిన డబ్బును సమకూరుస్తూ నైజీరియన్లు ఆర్థికంగా ఆదుకుంటున్నారు. ఈ వ్యవహారంలో నైజీరియాకు చెందిన ఎబుకా సుజి కింగ్‌పిన్‌గా ఉన్నట్లు గుర్తించారు. ఎబుకా నుంచి ఆనౌహ ÷-లబెస్సింగ్ అనే మహిళ ద్వారా డ్రగ్స్ సరఫరా సాగుతోంది. ఇప్పటివరకు 20 సార్లు ఆనౌహ బ్లెస్సింగ్ మాదకద్రవ్యాలు తీసుకొచ్చారు. గౌతమ్ అనే పెడ్లర్ ద్వారా హైదరాబాద్, రాజమహేంద్రవరం, ప్రకాశం జిల్లాకు ఇవి చేరుతున్నాయి. ఇందుకుగాను అతడికి నైజీరియన్ 9 నెలల్లో రూ.10 లక్షల కమిషన్ ఇచ్చాడు. బండ్లగూడలోని లుంబినీ కమ్యూనికేషన్స్ ద్వారా డబ్బు చెల్లింపులు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. పెడ్లర్లను నైజీరియన్లు ఆర్థికంగా ఆదుకుంటున్నారని... వాళ్లకు కావాల్సిన డబ్బును అరేంజ్ చేసి డ్రగ్ సరఫరాకు ఎంకరేజ్ చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. డ్రగ్స్ సరఫరాకు కింగ్ పిన్‌గా నైజీరియానుకు చెందిన ఎబుకా. ఎబుకా నుంచి బ్లెస్సింగ్ అనే మరో నైజీరియన్ ద్వారా ఇండియాలో రాష్ట్రాలకు డ్రగ్సురఫరా అవుతోంది. ఫిలింనగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, గచ్చిబౌలిలోని కస్టమర్లకు డ్రగ్స్ సప్లై చేస్తారు.

## వినుకొండ ఘటనపై వైకాపా దొంగ ఏడ్పులు

**హతుడు..హంతకుడు.. ఇద్దరూ వైకాపా వారే**
**వ్యక్తిగత కక్షలే హత్యకు కారణం**
**వైసిపి విమర్శలపై టిడిపి ఎదురుదాడి**

**అమరావతి,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

బుధవారం రాత్రి పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని ముండ్లమూరు బస్టాండ్ వద్ద నడిరోడ్డుపై, అందరూ చూస్తుండగా కత్తులతో షేక్ రషీద్ అనే యువకుడి దారుణ హత్య ఘటనపై విపక్ష వైసీపీ చేస్తున్న నేపథ్యంలో అధికార తెలుగుదేశం పార్టీ స్పందించింది. పొద్దున్నే 3 గంటలకు ఫోన్ చేసి బాబాయ్‌ని చంపేసి.. చంద్రబాబు చంపాడని పేపర్‌లో వేసిన నీచచరిత్ర వీళ్లదని టీడీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏది జరిగినా ముందు టీడీపీ మీద తోసేయటమే పనిగా పెట్టుకున్నారని మండిపడింది. తప్పు ఎవ్వడు చేసినా తప్పే... తప్పు చేసిన వాడిని కూడా కఠినంగా శిక్షించాలి. 5 ఏళ్లు విచ్చలవిడిగా రెచ్చిపోయిన ఈ వైసీపీ సైకోలకి పట్టిన మదం దించి, గంజాయిని అరికట్టటం, వైసీపీ సైకోలు చేసే ఈ దారుణాలు ఆపటడమే మా ప్రభుత్వ లక్ష్యం' అని టీడీపీ తేల్చి చెప్పింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించింది. హతుడు షేక్ రషీద్, చంపిన వ్యక్తి షేక్ జిలానీ ఇద్దరూ వైసీపీ వారేనని, వీరిద్దరూ వినుకొండలో రౌడీగా చెలామణి అవుతున్న వైసీపీ నేత పీఎస్ ఖాన్‌కు ప్రధాన అనుచరులు అనే విషయాన్ని పేర్కొంది. జగన్ రెడ్డికి ఈ పీఎస్ ఖాన్ ప్రధాన అనుచరుడు అని మండిపడింది. ఈ మేరకు ఓ దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని తెలుగు దేశం పార్టీ 'ఎక్స్' వేదికగా షేర్ చేసింది. కాగా షేక్ రషీద్ హత్యను తెలుగుదేశం పార్టీ మీదకు నెట్టేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం మొదలుపెట్టింది. గురువారం ఉదయం ఎక్స్ వేదికగా ఆంధ్రప్రదేశ్‌ను రక్షించాలంటూ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును ట్యాగ్ చేసి వైసీపీ పోస్ట్ పెట్టింది. తాము కూడా భారతదేశంలో భాగమేనంటూ పేర్కొంది. కాగా వారిద్దరూ మిత్రులే... మరో పేరుమోసిన రౌడీకి ప్రధాన అనుచరులే. రాజకీయ పార్టీ వైసీపీతో అంటకాగిన వారే. ఎన్నికల ముందు ఇద్దరి మధ్య తీవ్ర అభిప్రాయభేదాలు పొడసూపాయి. ఆ గొడవులు చివరికి బుధవారం రాత్రి నడిరోడ్డుపై, అందరూ చూస్తుండగా కత్తులతో నరుక్కునే వరకూ దారితీశాయి. హతుడు షేక్ రషీద్(25) ముండ్లమూరు బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి బయటకు వస్తున్నాడు. అదే సమయంలో హతుని మాజీ మిత్రుడు, పట్టణానికి చెందిన షేక్ జిలానీ కత్తితో రషీద్‌పై విచక్షణారహితంగా దాడి చేశాడు. చేతలు, తల, మెడపై కత్తితో కొట్టాడు. రషీద్ చెయ్యి తెగి రోడ్డుపై పడిపోయింది.

## రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది

**హత్యలు...హత్యాచారాలు అంటూ జగన్ ఆవేదన**
**వినుకొండ హత్య పరాకాష్ట అంటూ ట్వీట్**



**అమరావతి,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాపోయారు. వినుకొండలో నడిరోడ్డులో జరిగిన హత్యాకండపై గురువారం ట్విట్టర్ వేదికగా జగన్ స్పందిస్తూ లా అండ్ ఆర్డర్ అన్నది ఎక్కడా కనిపించడంలేదన్నారు. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. వైయస్సార్‌సీపీని అణగదొక్కాలన్న కోణంలో ఈ దారుణాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కొత్త ప్రభుత్వం వచ్చి నెలన్నర రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ అంటే హత్యలు, అత్యాచారాలు, రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు, విధ్వంసాలకు చిరునామాగా మారిపోయిందన్నారు. నిన్నటి వినుకొండ హత్య ఘటన దీనికి పరాకాష్ట అంటూ విరుచుకు పడ్డారు. నడిరోడ్డుపై జరిగిన ఈ దారుణకాండ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి సహా బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యక్తులు రాజకీయ దురుద్దేశాలతో వెనకుండి ఇలాంటి దారుణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, పోలీసు సహా యంత్రాంగాల న్నింటినీ నిర్వీర్యం చేశారన్నారు. దీంతో నేరగాళ్లు, హంతకులు చెలరేగిపోతున్నారన్నారు. అధికారం శాశ్వతం కాదని, హింసాత్మక విధానాలు వీడాలని చంద్రబాబును గట్టిగా హెచ్చరిస్తున్నానన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో ప్రత్యేక విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతల పరిస్థితులపై దృష్టిపెట్టాలని ప్రధానమంత్రి మోడీ, హోంమంత్రి మంత్రి అమిత్‌షాకి ఈ సందర్భంగా జగన్ విజ్ఞప్తి చేశారు. వైయస్సార్‌సీపీ కార్యకర్తలెవ్వరూ అధైర్యపడొద్దని అన్నిరకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వినుకొండలో టీడీపీ కార్యకర్తల చేతిలో హత్యకు గురైన రషీద్ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను అంటూ జగన్ ట్వీట్ చేశారు.

## వినుకొండ హత్యలో రాజకీయం లేదు

**ఇద్దరి మధ్య వ్యక్తిగత కక్షలతోనే హత్య**
**పల్నాడు జిల్లా ఎస్పీ కే.శ్రీనివాసరావు**




**పల్నాడు,జూలై18(పీపుల్స్ మోటివేషన్):**

బుధవారం రాత్రి పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని ముండ్లమూరు బస్టాండ్ వద్ద నడిరోడ్డుపై, అందరూ చూస్తుండగా కత్తులతో షేక్ రషీద్ అనే యువకుడి దారుణ హత్యకు గురయ్యాడు. ప్రత్యర్థి అతడిని కత్తితో నరికి చంపాడు. ఈ ఘటనపై పల్నాడు జిల్లా ఎస్పీ కే.శ్రీనివాసరావు స్పందించారు. వినుకొండలో వ్యక్తిగత కక్షలతోనే హత్య జరిగిందని అన్నారు. ఇద్దరి మధ్య వ్యక్తిగత కారణాలు వల్ల మాత్రమే ఈ హత్య జరిగిందని, ఈ హత్య కు రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించారు. హత్య చేసిన జిలానీ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. హత్య నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వినుకొండ పట్టణంలో 144 సెక్షన్ విధించామని వివరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని వార్నింగ్ ఇచ్చారు. కాగా ముండ్లమూరు బస్టాండ్ వద్ద నడిరోడ్డుపై అందరూ చూస్తుండగా షేక్ రషీద్ అనే యువకుడు ముండ్లమూరు బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి బయటకు వస్తుండగా... అదే సమయంలో హతుని మాజీ మిత్రుడు, పట్టణానికి చెందిన షేక్ జిలానీ కత్తితో రషీద్‌పై విచక్షణా రహితంగా దాడి చేశాడు. చేతలు, తల, మెడపై కత్తితో కొట్టాడు. రషీద్ చెయ్యి తెగి రోడ్డుపై పడిపోయింది. ఈ ఘటనను హత్యారాజకీయం చేయాలని భావించిన విపక్ష వైసీపీ.. ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేసింది. రాష్ట్రంలో పరిస్థితులు దిగజారాయంటూ ప్రచారానికి దిగింది. సోషల్ మీడియా వేదికగా ఫేక్ పోస్టులు పెడుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్పందించారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

శుక్రవారం । జులై । 19 । 2024

స్పోర్ట్స్ న్యూస్



# గిల్ తో పెళ్లిపై క్లారిటీ ఇచ్చిన బ్యూటీ!

క్రికెట్ కు సినిమా రంగానికి అవినాభావ సంబంధం ఉంది. చాలా మంది స్టార్ క్రికెటర్లు హీరోయిన్స్ ను పెళ్లి చేసుకున్న విషయం మనకు తెలియనిది కాదు. విరాట్ కోహ్లీ-అనుష్క శర్మ ఇందుకు చక్కటి ఉదాహరణ. ఇక పలానా క్రికెటర్లు, పలానా హీరోయిన్స్ తో రిలేషన్ షిప్ లో ఉన్నారని ఎన్నో వార్తలు మనం వింటూనే ఉంటాం. టీమిండియా స్టార్ శుబ్ మన్ గిల్ గురించి రోజూ ఏదో ఒక వార్త వింటూనే ఉంటాం. కొన్ని రోజుల క్రితం ఓ హీరోయిన్ తో శుబ్ మన్ గిల్ పెళ్లి జరగబోతుందనే వార్త వైరల్ గా మారిన విషయం తెలిసిందే. తాజాగా గిల్ తో పెళ్లిపై క్లారిటీ ఇచ్చింది ఆ బ్యూటీ. పూర్తి వివరాల్లోకి వెళితే.. శుబ్ మన్ గిల్.. టీమిండియాలోకి వచ్చిన అతి కొద్ది కాలంలోనే అద్భుతమైన క్రికెటర్ గా గుర్తింపు సంపాదించుకున్నాడు. అలాగే జట్టులో స్థానం సుస్థిరం చేసుకున్నాడు. ఆటతో ఎంత పేరు తెచ్చుకున్నాడో.. ప్రేమ వ్యవహారాల్లో కూడా అంతే పేరు తెచ్చుకున్నాడు. సారా టెండుల్కర్ తో పాటుగా ఓ హీరోయిన్ తో రిలేషన్ లో ఉన్నట్లు న్యూస్ వైరల్ అయిన విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు ఏకంగా సీరియల్ హీరోయిన్ తో డిసెంబర్ లో పెళ్లి పీటలెక్కబోతున్నాడన్న వార్త హాట్ టాపిక్ గా మారింది. ఆ హీరోయిన్ పేరి రిద్దిమా పండిట్. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చింది. రిద్దిమా పండిట్ మాట్లాడుతూ..'శుబ్ మన్ గిల్ కు నాకు ఎలాంటి సంబంధం లేదు. అతడొక గొప్ప స్పోర్ట్స్ పర్సన్ అని నాకు తెలుసు. అంతే తప్ప నాకు అతడి గురించి ఇంకేం తెలీదు. ఒకవేళ గిల్ ని కలిస్తే ఈ రూమర్ గురించి చెప్పి నవ్వుకుంటాము. గిల్ చాలా క్యూట్ గా ఉంటాడు. అయితే పెళ్లి వార్తల్లో ఎలాంటి నిజం లేదు' అంటూ పెళ్లి రూమర్లపై క్లారిటీ ఇచ్చింది ఈ బ్యూటీ. కాగా.. గతంలో సచిన్ కూతురు సారా టెండుల్కర్, హీరోయిన్ సారా అలీఖాన్ లతో డేటింగ్ చేసినట్లు న్యూస్ వైరల్ గా మారింది.



# ఐసీసీ ఛైర్మన్‌గా జై షా.. బీసీసీఐ అధ్యక్ష పదవికి లైన్ క్లియర్!

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కార్యదర్శి జై షా.. అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి (ఐసీసీ) ఛైర్మన్‌గా పదవి చేపడతాడా? అని ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. శుక్రవారం (జులై 19) కొలంబోలో జరగనున్న ఐసీసీ వార్షిక సమావేశం (ఏజీఎం)లో ఈ విషయంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. జులై 19 నుంచి 22 వరకు ఐసీసీ సమావేశాలు జరగనున్నాయి. ఐసీసీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌లో మూడు స్థానాలకు వార్షిక సమావేశాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అలానే ఐసీసీ కొత్త ఛైర్మన్ గురించి, ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్‌కు భారత్ వెళ్తుందా? అనే విషయాలపై చర్చ సాగనుంది.ప్రస్తుతం న్యూజిలాండ్‌కు చెందిన గ్రెగ్ బార్క్లే ఐసీసీ ఛైర్మన్‌గా ఉన్నారు. 2025 వరకు అయనను కొనసాగించే అవకాశాలు లేకపోలేదు. ఒకవేళ జై షా పోటీ చేస్తే ఏకగ్రీవంగా ఎన్నికవుతాడు. జై షా ఐసీసీ ఛైర్మన్ అయితే.. బీసీసీఐ అధ్యక్ష పదవికి లైన్ క్లియర్ అవుతుంది. బీసీసీఐ రూల్స్ ప్రకారం.. ఓ వ్యక్తి 6 ఏళ్ల పాటు మాత్రమే వరుసగా పదవిలో కొనసాగే ఛాన్స్ ఉంది. ఇప్పటికే చాలా ఏళ్లుగా బీసీసీఐ కార్యదర్శిగా ఉంటున్నారు. కాబట్టి జై షా తప్పక విరామం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సమయంలో ఐసీసీ ఛైర్మన్‌గా జై షా బాధ్యతలు అందుకుంటే.. 2028లో బీసీసీఐ అధ్యక్ష పదవి అందుకోవడానికి అతనికి లైన్ క్లియర్ అవుతుంది. ఐసీసీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించిన అనుభవం కారణంగా జై షాకు పోటీ కూడా ఉండదనే చెప్పాలి.






టీమిండియా కొత్త కోచ్ గంభీర్ కు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ బిగ్ షాక్ ఇచ్చారని సమాచారం. కోచ్ గా బాధ్యతలు చేపట్టే ముందు భారత క్రికెట్ నియంత్రణ మండలి నుంచి గంభీర్ ఆదనపు అధికారాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతను జట్టు ఎంపికలో అధిక జోక్యం చేసుకుంటున్నట్లు అర్థమవుతుంది. ఇప్పటికే టీ20 ఫార్మాట్ లో రోహిత్ శర్మ వారసుడిగా సూర్య కుమార్ యాదవ్ ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యాను ఆటగాడిగానే కొనసాగించాలని గంభీర్ నిర్ణయించినట్లు నేషనల్ మీడియా కోడై కూస్తోంది. శ్రీలంక పర్యటనలో టీమిండియా మూడు టీ20లతో పాటు మూడు వన్డేలు ఆడనుంది. ఈ పర్యటన నుంచి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బూమ్రాలకు విశ్రాంతి ఇవ్వాలని సెలక్టర్లు భావిస్తున్నారు. అయితే శ్రీలంకతో వన్డే సిరీస్ కు సీనియర్ ఆటగాళ్ళంతా అందుబాటులో ఉండాలని గంభీర్%ా%. సెలెక్టర్లను కోరినట్లు వార్తలు వచ్చాయి. అంతేకాకుండా హెూమ్ సీజన్ కు ముందు అతను ఎన్సీఏ వేదికగా ప్రాక్టీస్ క్యాంప్ నిర్వహించాలను కుంటున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే.. తాము శ్రీలంక టూర్ కు వెళ్లబోమని.. గంభీర్ పై బీసీసీఐకి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఫిర్యాదు చేశారట.



## నన్ను వెనకుండి నడిపించారు: దూబె

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తనకు చాలా మద్దతు ఇచ్చారని టీమిండియా యువ ఆటగాడు శివమ్ దూబె తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024లో ప్రతి మ్యాచ్ నుంచి ఎంతో నేర్చుకున్నానని, జట్టులోని సహచరులు అండగా నిలిచారన్నాడు. టీ20 ప్రపంచకప్ భారత జట్టు గెలవడంతో తన పాత్ర ఉండటం ఎంతో గర్వంగా ఫీలవుతున్నా అని దూబె చెప్పుకొచ్చాడు. పొట్టి టోర్నీలో దూబె 8 మ్యాచుల్లో 133 పరుగులు చేశాడు. ఫైనల్ మ్యాచ్‌లో కీలక సమయంలో 16 బంతుల్లోనే 27 పరుగులు చేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో శివమ్ దూబె మాట్లాడుతూ 'టీ20 ప్రపంచకప్ ప్రయాణం చాలా బాగుంది. ఫైనల్ మ్యాచ్ అత్యంత కఠిన సవాల్ అని చెప్పాలి. జట్టు విజయంలో నా పాత్ర ఉండటం గర్వంగా ఫీలవుతున్నా. మెగా టోర్నీలో ప్రతి మ్యాచ్ నుంచి ఎంతో నేర్చుకున్నా. సహచరులు అండగా నిలిచారు. అభిమానులు నిరంతరం ఉత్తేజపరిచారు. ఫైనల్ మ్యాచ్లో జట్టు కోసం నా అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించే అవకాశం దక్కింది. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనేందుకు ప్రయత్నించా. టోర్నీ ఆరంభంలో మాత్రం కాస్త ఇబ్బంది పడ్డా. ఆ సమయంలో కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ అండగా నిలిచారు. నా బలమేంటో చెప్పారు. వారి మద్దతు వల్లే రాణించగలిగా. నిరంతరం నా వెనకుండి నడిపించారు. నాపై వారికున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో ఆడా. భవిష్యత్తులోనూ జట్టు విజయాల్లో నా పాత్రను పోషించడానికి సిద్ధంగా ఉన్నా' అని తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024 తర్వాత జింబాబ్వేతో టీ20 సిరీస్‌లో శివమ్ దూబె ఆడాడు. చివరి మ్యాచ్‌లో 12 బంతుల్లో 26 పరుగులు చేశాడు. దీంతో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఇక జులై 27 నుంచి ఆరంభం అయ్యే శ్రీలంకతో సిరీస్‌లో అతడికి చోటు ఖాయం. నేడు బీసీసీఐ భారత జట్టును ప్రకటించనుంది. ఈ సిరీస్‌లో కూడా రాణిస్తే.. భారత టీ20 జట్టులో సుస్థిర స్థానం అవుతుంది. ఇప్పటికే రోహిత్, కోహ్లీ, జడేజాలు వీడ్కోలు పలికిన నేపథ్యంలో యువకులకు అవకాశాలు దక్కనున్నాయి.

# పేస్‌ను రాబట్టడం చాలా కష్టం

పీఎల్‌తో వెలుగులోకి వచ్చిన స్పీడ్ బౌలర్ ఉమ్రాన్ మాలిక్. నిలకడగా 145ం వేస్తూనే మెగా లీగ్‌లో అత్యధికంగా 157 కి.మీ. వేగాన్ని తాకాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ 156 కి.మీ. మార్క్‌కు చేరాడు. మూడేళ్ల కిందట ఐపీఎల్‌లోకి అడుగుపెట్టిన అతడికి 2022 సీజన్ బ్రేక్ ఇచ్చింది. 14 మ్యాచుల్లో 22 వికెట్లు తీసి సత్తా చాటాడు. అతడి పేస్ దెబ్బకు స్టార్ బ్యాటర్లు సైతం కంగుతిన్నారు. కానీ, ఆ తర్వాత లెంగ్త్‌ను కోల్పోవడంతో భారీగా పరుగులు సమర్పించుకున్న ఉమ్రాన్ జట్టులో స్థానాన్ని చేజార్చుకున్నాడు. భారత్ తరఫున ఎంపికైనప్పటికీ చోటును నిలబెట్టుకోలేదు. అతడి బౌలింగ్ ప్రదర్శన దారుణంగా పడిపోవడానికి కారణాలను భారత మాజీ బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే విశ్లేషించాడు. "పేస్‌ను రాబట్టడం చాలా కష్టం. సహజసిద్ధంగా ఉమ్రాన్‌కు (అది అలవడింది. ఇలాంటి అరుదైన ప్రతిభకు సాన బెట్టాల్సిన అవసరం ఉంది. నిలకడగా 145 - 148 కి.మీ. వేగంతో బంతులేయడం చాలా కష్టం. కొందరు అంటున్నట్లు స్పీడ్ గన్ 160 కి.మీ. వరకు ఉంటుందంటే నమ్మను కానీ అతడికి బలం పేస్. చాలా వేగంగా పిచ్‌పై బంతిని సంధిస్తాడు. నిలకడగా అదే స్పీడ్‌తో బంతులేయడం అద్భుతం. కానీ, అతడు దానిని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నాడనేది ముఖ్యం. టీ20ల్లో బంతిపై నియంత్రణ అత్యంత కీలకం. ఏమాత్రం లెంగ్త్ మిస్ అయినా బ్యాటర్లు విధించే శిక్షకు గురికావాల్సి ఉంటుంది. బౌలర్ ఇబ్బందులు ఎదుర్కోవడం ఖాయం. అప్పుడు కెప్టెన్ నమ్మకాన్ని కూడా కోల్పోవడం వల్ల జట్టులో సుస్థిరంగా స్థానం ఉండదు. ఇదే సమస్య ఉమ్రాన్ ఎదుర్కొంటున్నాడు. లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేయాలంటే.. అతడు ఎక్కువగా రంజీ మ్యాచులు ఆడాలి. అప్పుడే పట్టు సాధించే అవకాశం ఉంది. మేం అతడిని రంజీల్లో ఆడేందుకు ఎక్కువగా ప్రోత్సహించాం. క్లిష్ట పరిస్థితుల్లో బౌలింగ్ వేయడం వల్ల నైపుణ్యాలకు పదును పెట్టేందుకు ఆస్కారం ఉంటుంది. తప్పకుండా భవిష్యత్తులో మంచి ప్రదర్శన చేస్తాడనే నమ్మకం ఉంది" అని పరాస్ మాంబ్రే తెలిపారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# తేజస్ కంచర్ల విభిన్నమైన చిత్రం

ఉరుకు పటేల టైటిల్ రోల్‌తో మూవీ

హుషారు' వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన నటుడు తేజస్ కంచర్ల ఇప్పుడు మరింతగా ప్రేక్షకులకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం తేజస్ చేస్తున్న 'ఉరుకు పటేల' చిత్రం.. ప్రేక్షకులకు ఆయనని మరింత దగ్గర చేస్తుందని ఎంతో నమ్ముతున్నారు. తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'గెట్ ఉరిక్డ్‌÷డ్' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. ఈ ఫస్ట్ లుక్‌తో పాటు చిత్ర వివరాలను తాజాగా మేకర్స్ తెలియజేశారు. ముందుగా ఈ పోస్టర్‌ను గమనిస్తే.. తేజస్ కంచర్ల పరిగెడుతుంటే అతని వెనుక కత్తిని ఎవరో విసిరేసినట్లు కనిపిస్తుంది. మరో వైపు మంగళసూత్రం, పోస్టల్ బ్యాలెట్ పేపర్, పాల క్యాన్ అన్నీ కనిపిస్తున్నాయి. ఇది గ్రామీణ నేపథ్యంలో భావోద్వేగాల ప్రధానంగా సాగే చిత్రమని ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే తెలుస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని కలిగించేలా ఉంది. ఈ సినిమాలో ప్రేక్షకులకు కావాల్సిన అన్ని అంశాలు ఉంటాయనే దానికి సింబాలిక్‌గా పోస్టర్‌ని డిజైన్ చేశారు. అలాగే ఈ టైటిల్‌కు మాదిరిగానే.. సినిమా కూడా ఉరుకే ఉరుకు అన్నట్లుగా ఉంటుందనేలా ఈ ఫస్ట్ లుక్ క్లారిటీ ఇచ్చేస్తోంది. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈ 'ఉరుకు పటేల' సినిమాను నిర్మిస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ సినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఇప్పటికే సినిమా చిత్రీకరణ పూర్తయ్యిందని.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని, త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తామని ఈ సందర్భంగా చిత్రయూనిట్ తెలియజేసింది.



# డిసెంబర్‌లో కన్నప్ప విడుదల

పుష్ప-2తో పోటీకి సన్నద్ధం

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకుడు. భారీ బడ్జెట్, పలువురు ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించిన ఈ సినిమా విడుదల కోసం సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా విష్ణు పెట్టిన పోస్ట్‌తో రిలీజ్‌పై కారిటీ వచ్చింది. 'డిసెంబరు 2024' అని ఆయన ట్వీట్ చేశారు. కన్నప్ప హ్యాష్‌ట్యాగ్ జోడించారు. విడుదల తేదీని త్వరలోనే ప్రకటించే అవకాశాలున్నాయి. 'పుష్ప 2' డిసెంబరు 6న రిలీజ్ చేయనున్నట్టు టీమ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప' డిసెంబరు మూడు,నాలుగో వారంలో విడుదలయ్యే అవకాశాలున్నాయని సినీ వర్గాల సమాచారం.

ఈ పాన్ ఇండియా చిత్రంలో ప్రీతి ముకుందన్ హీరోయిన్. ప్రభాస్, అక్షయ్ కుమార్, శరత్‌కుమార్, మోహన్‌లాల్ తదితరులు ఈ సినిమాలో సందడి చేయనున్నారు. విష్ణు.. తిన్నడు పాత్ర పోషించారు. అధిక భాగం షూటింగ్ న్యూజిలాండ్‌లో జరిగింది. కన్నప్ప భక్తి




చిత్రం మాత్రమే కాదని, అదొక చరిత్ర అని మోహన్ బాబు ఓ సందర్భంలో అన్నారు. ఈ చిత్రానికి ఆయన నిర్మాతగా వ్యవహరించడంతో పాటు ఓ కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా టీజర్ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రదర్శితమైన సంగతి తెలిసిందే. ఇటీవల సోషల్ మీడియాలోనూ విడుదలై, ప్రేక్షకులను అలరించింది.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా హాలీవుడ్ లెవల్లో ఉన్న ఈ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ సినిమాను డిసెంబర్‌లో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.ఒకవేళ ఇదే నిజమైతే మంచు విష్ణు భారీ సాహసం చేయబోతున్నాడు. ఎందుకంటే ఇప్పటికే డిసెంబర్‌ను బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ బుక్ చేసుకుంది. ముఖ్యంగా టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప ది రూల్ రాబోతుంది. డిసెంబర్‌లో ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ సినిమాకు పోటీగా కన్నప్పను దించడం అనేది సాహసంతో కూడుకున్న పని అని ఇది కన్నప్పకు ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. కాగా కన్నప్ప విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# అల్లు అర్జున్‌తో సుకుమార్ గొడవ పడ్డారా ?



చిత్రం షూటింగ్ డిలేపై సర్వత్రా అనుమానాలు

ప్రస్తుతం టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రాలలో పుష్ప ఒకటి. బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రైజ్' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతుంది. టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయికగా నటిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి గత రెండు రోజులుగా ఒక వార్త సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతుంది. దర్శకుడు సుకుమార్, అల్లు అర్జున్‌ల మధ్య ఉన్న రిలేషన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.ఆర్య సినిమాతో మొదలైన ఈ జర్నీ ఇప్పటివరకు కొనసాగుతుంది. అయితే తాజాగా వీరిద్దరి మధ్య గొడవ జరిగినట్లు తెలుస్తుంది. పుష్ప 2 షూటింగ్ చివరి దశలో ఉన్న క్రమంలో వీరిద్దరి మధ్య గొడవ జరిగినట్లు.. దీంతో అల్లు అర్జున్ సుకుమార్ మీద ఉన్న కోపంతో తన గడ్డం తీసేసి ట్రిప్‌కు చెక్కేసారని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే గడ్డం పెరిగే బన్నీ షూటింగ్‌కు వచ్చేలోపు సుకుమార్ ట్రిప్‌కు వెళ్లబోతున్నాడని తెలుస్తుంది. దీంతో ఈ విషయం నిజామా కాదా అనేది తెలియాలంటే చిత్రబృందం ప్రకటించేవరకు ఆగాల్సిందే. మరోవైపు వీరి గొడవ వలన ఈ షూటింగ్ వాయిదా పడిందని ఇప్పటికే ఆగష్టు నుంచి డిసెంబర్‌కు వాయిదా పడిన ఈ చిత్రం డిసెంబర్‌లో అయిన విడుదల అవుతుందా లేదా 2025 లోకి వెళుతుందా అనేది తెలియాల్సి ఉంది. మరోవైపు ఈ మూవీ షూటింగ్ జూలై ఎండింగ్ నాటికి ముగించాలని అల్లు అర్జున్ ఆర్డర్ వేసినట్లు సమాచారం. అయితే షూటింగ్ పూర్తి కావడానికి ఇంకో నెల సమయం పడుతుందని. ఇప్పటికే కొన్ని ఎపిసోడ్‌లను సుకుమార్ రీడిజైన్ చేసినట్లు తెలుస్తుంది. దీంతో ఈ షూటింగ్ ఎఫెక్ట్ పడినట్లు సమాచారం. మరోవైపు వీఎఫ్ఎక్స్ వర్క్ విషయంలో సుకుమార్ కన్విన్స్ కాకపోవడంతో అవి పూర్తి కావడానికి ఎక్కువ సమయం పడుతుందని తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఫిల్మ్ సిటీలో శరవేగంగా తండేల్ చిత్రీకరణ

నాగచైతన్య, లేడీ పవర్‌స్టార్ సాయి పల్లవి రెండోసారి తెరపై సందడి చేయడానికి సిద్ధమయ్యారు. వీరిద్దరూ జంటగా 'తండేల్' సినిమా తెరకెక్కుతోంది. చందు మొండేటి దర్శకుడు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. ప్రధాన పాత్రధారులపై కీలకమైన టాకీ పార్టును తెరకెక్కిస్తున్నారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో నాగచైతన్య, సాయిపల్లవి డీగ్లామర్ పాత్రల్లో నటిస్తున్నారు. పాత్రలు వేషం, సంభాషణలు అత్యంత సహజంగా ఉంటాయని, భారీ హంగులతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి పంచుతుందని సినీ వర్గాలు తెలిపాయి. 'విరాటపర్వం', 'గార్గి' చిత్రాల్లో నటనకుగానూ ఉత్తమ నటిగా రెండు ఫిల్మ్‌ఫేర్ పురస్కారాల్ని సొంతం చేసుకున్నారు సాయిపల్లవి. ఈ సందర్భంగా ఆమెని 'తండేల్' సినిమా సెట్లో ఆ చిత్రబృందం సత్కరించింది.



# మహేశ్‌బాబు పుట్టిన రోజు



ఆగస్ట్ 9న మురారి రీ రిలీజ్‌కు న్నాహాలు

మహేష్ బాబు పుట్టినరోజైన ఆగస్టు 9న అభిమానులు తమ అభిమాన నటుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుతూ ఉండటం ఆనవాయితీ. అయితే ఈ సంవత్సరం మహేష్ బాబు అభిమానులు రాజమౌళితో సూపర్ స్టార్ చెయ్యబోయే సినిమా గురించి ఏదైనా సమాచారం ఆరోజు ఇస్తారేమో అని ఎదురు చూస్తున్నారు. కానీ అటువంటిదేమీ ఉండకపోవచ్చు అని తెలుస్తోంది. ఎందుకంటే ఆ సినిమా ఇంకా ప్రీ ప్రొడక్షన్ స్టేజ్ లోనే వున్నట్టుగా భోగట్టా, అందుకని ఆ సినిమా నుండి ఎటువంటి అప్డేట్ ఉండకపోవచ్చు అని అంటున్నారు. అయితే ఆగస్టు 9 న మహేష్ అభిమానులు ఇంకో విధంగా సంబరాలు చేసుకోవచ్చు. 'మురారి' సినిమాని ఆగస్టు 9న మళ్ళీ థియేటర్స్ విడుదల చేస్తున్నారు. మహేష్ బాబు కెరీర్ తొలినాళ్లలోనే దర్శకుడు కృష్ణ వంశి తో పనిచేసే అవకాశం దక్కింది. కృష్ణ వంశి, మహేష్ బాబు కాంబినేషన్ లో వచ్చిన 'మురారి' సినిమా మహేష్ బాబు కెరీర్ లో ఒక కీలకమైన సినిమాగా చూపొచ్చు. ఇందులో మహేష్ బాబు నటన అత్యుత్తమంగా ఉంటుంది. ఈ సినిమా అప్పట్లో విజయవంతమైన సినిమా. నందిగం రామలింగేశ్వర రావు నిర్మాత. మహేష్ బాబు కథానాయకుడిగా నటించడం మొదలు పెట్టిన తరువాత 'మురారి' అతనికి నాలుగో సినిమా. ఈ సినిమాలో పాటలు అన్నీ పెద్ద విజయం సాధించాయి. మణిశర్మ సంగీతం ఈ సినిమాకి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే సినిమా కుటుంబ సమేతంగా చూసే సినిమా కూడాను. కృష్ణవంశి అత్యద్భుతంగా తెరకెకెక్కించిన సినిమాలలో 'మురారి' ఒకటి. ఇందులో సోనాలి బెంద్రే కథానాయికగా నటించింది. సత్యనారాయణ, ప్రసాద్ బాబు, శివాజీ రాజా, చిన్నా, అల్లరి రవి బాబు, గొల్లపూడి, రఘుబాబు లాంటి నటీనటులు చాలామంది వుంటారు. లక్ష్మి ఇందులో మహేష్ బాబు తల్లిగా ఒక ముఖ్యమైన పాత్రలో నటించగా, సుకుమారి అనే మలయాళం నటి మహేష్ బాబు నాయనమ్మగా ఇంకో ముఖ్యపాత్రలో కనపడతారు. అందరూ ఎంతో సహజసిద్ధంగా నటించి మెప్పించిన ఈ 'మురారి' సినిమా ఆగస్టు 9న మహేష్ జన్మదిన సందర్భంగా మళ్ళీ థియేటర్స్ లో విడుదలవుతోంది. అభిమానులు ఈ సినిమాతో మహేష్ జన్మదిన వేడుకల్ని సంబరంగా జరుపుకోవచ్చు అని అనుకుంటున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com